సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
మంగళవారం 26 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 239
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## మోడీ డిగ్రీ వివాదంపై హైకోర్టు విచారణ

వివరాలు తెలపాల్సిన అవసరం లేదని వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్25(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ విశ్వవిద్యాలయానికి కేంద్ర సమాచార కమిషన్ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు పక్కనపెట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న రిజర్వ్ చేసిన తీర్పును జస్టిస్ సచిన్ దత్తా సోమవారం వెలువరించారు. నీరజ్ అనే వ్యక్తి

మిగతా 2 లో..



## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా
ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు
దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

న్యూఢిల్లీ,ఆగస్ట్25(సాక్ష్యం): ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన

మిగతా 2 లో..



"విద్యా ప్రమాణాలు పెంచుకోవాలంటే నేను చేయగల్గింది ఏంటో చెప్పండి. పేదరికం మాకు కొత్తదనం కాదు, చుట్టం కాదు. పేదరికం మా జీవన విధానంలో ఒక భాగం. విద్యార్థులు మీకు ఇబ్బంది కలిగించిన వారికి మీ నిరసన తెలపండి. మీ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వాళ్లను అడ్డుకుంటే అభివృద్ధి ఎలా జరుగుతుందో ఆలోచించుకోవాలి. ప్రపంచంలో పోటీపడేటట్లుగా ఒక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ స్థాయిలో ఓయూను అభివృద్ధి చేసుకుందాం. మీకోసం రూ.1,000 కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వానికి ఏ అభ్యంతరం లేదు" -సీఎం రేవంత్ రెడ్డి

# 'ఆక్స్‌ఫర్డ్' స్థాయిలో ఓయూ అభివృద్ధి




## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వవైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నిరసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సీఎం

హైదరాబాద్,ఆగస్ట్25(సాక్ష్యం): తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను

మిగతా 2 లో..

## ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్, మంత్రులు

బీసీ బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు

న్యూఢిల్లీ,ఆగస్ట్25(సాక్ష్యం): ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై

మిగతా 2 లో..

## ప్రొఫెసర్ కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

హైదరాబాద్,ఆగస్ట్25(సాక్ష్యం): ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు.

మిగతా 2 లో..

# మోసం చేయండలో ఇద్దరూఇద్దదే

- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ, రేవంత్
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్25(సాక్ష్యం): దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని

మిగతా 2 లో..

## సీఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్25(సాక్ష్యం): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్÷-హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే

మిగతా 2 లో..

## కోదండరామ్‌పై మొసలి కన్నీరు

- దమ్ముంటే కోదండరామ్‌ను సీఎంను చేయాలి
- ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్ట్25(సాక్ష్యం): ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాం పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి ఆహా నా పెళ్లంట సినిమా తీయాలని ఎద్దేవా చేశారు. ఓయూకు వెయ్యి కోట్లు- ఇవ్వాలన్నారు. కోదండరామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డి కంటే

మిగతా 3 లో..



## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

### పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్

న్యూఢిల్లీ,ఆగస్ట్25(సాక్ష్యం): భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం

మిగతా 3 లో..

## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

హైదరాబాద్, ఆగస్ట్25(సాక్ష్యం): దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి

మిగతా 2 లో..

## వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత..

# పాదయాత్ర

### గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్

- ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌కు శిక్ష తప్పదు
- బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం
- రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు

కరీంనగర్,ఆగస్ట్25(సాక్ష్యం): రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని

మిగతా 3 లో..



## దర్యాప్తుకు సహకరించండి


### ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,ఆగస్ట్25(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు

మిగతా 3 లో..

## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

### యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ,ఆగస్ట్25(సాక్ష్యం): మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు

మిగతా 3 లో..

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

- కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు
- రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల
- కొనసాగుతున్న యూరియా పడిగాపులు

హైదరాబాద్,ఆగస్ట్25(సాక్ష్యం): తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ఆర్థిక దివాళాపై ఎన్నాళ్లీ మౌనం!

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు.దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ధి పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చున్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్ధత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# 'ఆక్స్‌ఫర్డ్' స్థాయిలో ఓయూ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, భీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని




యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ– లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు..

యూనివర్సిటీ– అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీలో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

## ప్రొఫెసర్ కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

మొదటిపేజీ తరువాయి..

మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమిర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎష ఆసస)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు- చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

## మోడీ డిగ్రీ వివాదంపై హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోడీ డిగ్రీ వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద సీఐసీకి దరఖాస్తు పెట్టారు. ప్రధాని 1978లో బీఏ పూర్తి చేశారు. దీంతో ఆ ఏడాది బీఏ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రికార్డుల తనిఖీకి 2016 డిసెంబరులో ప్రధాన సమాచార కమిషనర్ అనుమతించారు. దీన్ని డీయూ సవాలు చేయగా.. 2017 జనవరిలో ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. తెలుసుకునే హక్కు కన్నా వ్యక్తిగత గోప్యతా పరిరక్షణ హక్కు మిన్న కాబట్టి.. సీఐసీ ఉత్తర్వును కొట్టివేయాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ప్రధాని మోడీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించడానికి యూనివర్సిటీ- సిద్ధంగానే ఉన్నా.. ఆర్టీఐ కింద ఈ వివరాలను అపరిచితులతో పంచుకునేందుకు సుముఖంగా లేదని తెలిపారు.

## మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దదే


మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు–బడులు, పరిశ్రమలు, విభజన హామీలు – అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు–కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

## ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్, మంత్రులు

మొదటిపేజీ తరువాయి..

న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్ కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్ కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బావిస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు– తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్ గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు. దీంతో వరంగల్ పర్యటనలో ఉన్న సీతక్క, కరీంనగర్ పాదయాత్రలో ఉన్న పొన్నం ప్రభాకర్ సహా మిగిలిన మంత్రులు హుటాహుటిన ఢిల్లీ బయల్దేరివెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు– పూర్తి చేసింది. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ సూచన మేరకు కులగణన నిర్వహించి బీసీల లెక్క తేల్చింది. ఈ మేరకు 42???



రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని ఎలాగైనా అమల చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు– ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం నిర్వహించింది. పార్లమెంటు–లో నిరసన వ్యక్తం చేసింది. రాష్ట్రపతిని కలిసి నేరుగా విజ్ఞప్తి చేసేందుకు ప్రయత్నించగా అపాయింట్ మెంట్ దొరకలేదు. వీలైనంత త్వరగా బీసీ రిజర్వేషన్లను కొలిక్కి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి..

ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు– ఐఐటీ– గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

## సీఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి–2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్÷–హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు.

## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ- మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటు-న్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు- విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సొనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ-షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

## కోదండరామ్‌పై మొసలి కన్నీరు

మొదటిపేజీ తరువాయి..

అర్హుడన్నారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోయి కోదండరామ్ కు సీఎం పదవి అప్పగించాలని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకుల బిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే అడ్డుకున్నారని అన్నారు. మేము కోదండరామ్ ను అడ్డుకోలేదు. మా గొంతుకోయడం కోసం కోదండరామ్ ను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారన్నారు. కోదండరామ్ తో రేపు పొద్దున మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరామ్ ను నిలబెట్టాలని సవాల్ విసిరారు. కోదండరామ్ ను లిటిగేషన్ లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. సీఎం కుర్చీని గౌరవించాలని అంటున్న రేవంత్ రెడ్డి మంత్రి పదవిని, వైస్ ఛాన్సలర్ పదవిని ఎందుకు గౌరవించడం లేదన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు- అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు. పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానా లు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద



రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. కోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలను కాదు జింకలు, నెమళ్లను చంపారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. ఉస్మానియా భూములను బీఆర్ఎస్ ప్లాట్లు- చేసుకుని అమ్ముకుంటారని రేవంత్ రెడ్డి అంటున్నారు. గచ్చిబౌలి భూములను ప్లాట్లు- చేసి అమ్ముకున్నది ఎవరో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

మొదటిపేజీ తరువాయి..

చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూఢిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునేవారు.ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్రమత్తం చేసినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు- తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

## జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

### ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విముక్తి

### 2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా

హైదరాబాద్,ఆగస్ట్25(సాక్ష్యం): హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని,




ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు- హైడ్రా అధికారులు వెల్లడించారు. మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్దాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది. పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు- హైడ్రా అధికారులు వివరించారు. ఆ భూమిని జీహెచ్ఎంసి పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. నర్సరీ నడపరాదు. కానీ, అక్కడ అనుమతిలేని పెద్దుల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు.జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. లేఅఔట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతినిచ్చిందని హైడ్రా అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలను హైడ్రా చేపట్టింది. నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి అక్కడ పెద్దలతో పాటు- ఆక్రమణలను తొలగించింది. 2.000 చ.గ.ల స్థలంలో హైడ్రా కాపాడినట్టు- పేర్కొంటూ బోర్డులను హైడ్రా ఏర్పాటు- చేసింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ హౌసింగ్ సొసైటీ- అధ్యక్షుడు రవీంద్రనాథ్‌తో పాటు- పాలక మండలి సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. సుదీర్ఘంగా తాము చేస్తున్న న్యాయ పోరాటం ఫలించిందని వారు పేర్కొన్నారు. రూ. 100 కోట్ల విలువచేసే భూమిని కబ్జాదారుల నుండి విడిపించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు- జీహెచ్ఎంసి అధికారులకు సొసైటీ- ప్రతినిధులు, పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత..

# పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్‌పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ- ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు- ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్విండ్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

## దర్యాప్తుకు సహకరించండి

మొదటిపేజీ తరువాయి..



దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

మొదటిపేజీ తరువాయి..

విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు- ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు- బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర-కై-నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గత పక్షం రోజులుగా ఇదే పరిస్తితి ఉంది. దీంతో రైతులు మండిపడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.


**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

తార్నాక బ్రాంచ్, 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్ తార్నాక, స్ట్రీట్ నం.01, హైదరాబాద్-500017
మెయిల్ ఐడి:taranaka@canfinhomes.com,సెల్: :7625079156 ల్యాండ్ లైన్: 040-27005553

అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

ఇందుమూలముగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా **శ్రీమతి మారపల్లి జయ (రుణగ్రహీత)** మరియు **శ్రీ మారిపల్లి భాస్కర్ (హామీదారులు)** నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన **రూ. 38,30,000/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ముప్పై వేలు మాత్రమే) 25-08-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను రాబట్టుకొనేందుకు **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, తార్నాక** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **16-09-2025**న ఇ-వేలం నిర్వహించబడుతుంది. రిజర్వ్ ధర **రూ.30,00,000/- (రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 3,00,000/- (రూపాయలు మూడు లక్షలు మాత్రమే).**

స్థిరాస్తి సంక్షిప్త వివరణ

తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్‌లోని మెట్టుగూడలోని ఆలుగడ్డబావి వద్ద రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.201 (12-8-309/201), "శ్రీ రేణుక నిలయం" రెండవ అంతస్తులో, 850 చదరపు అడుగులు (సాధారణ ప్రాంతాలు & ఒక ద్విచక్ర వాహన పార్కింగ్‌తో సహా) నిర్మించబడిన విస్తీర్ణంతో, 25 చదరపు గజాలు లేదా 20.97 చదరపు మీటర్ల విభజించబడని భూమితో, 110 చదరపు గజాలలో, మున్సిపల్ నెం.12-8-309 కలిగిన నిర్మిత ప్రాంగణం మరియు సరిహద్దులుగా: **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, ఇంటి నెం.12-8-310, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, ఇంటి నెం.12-8-308, **తూర్పు:** మెట్ల, లిఫ్ట్ లేన్, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై, 12 విశాలమైన రోడ్డు. చుట్టుకొలత: లేదు.

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ https://www.canfinhomes.com/SearchAuction.aspxలో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: www.bankeauctionwizard.com

తేది: 25-08-2025
ప్రదేశం: తార్నాక

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.



**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

ప్లాట్ నం. 28, భ్రమరాంబికా కాలనీ, బీరంగూడ, ఆర్ సి పురం, హైదరాబాద్-502032.
ఫోన్ నం: 08455-280777, ఇమెయిల్: ramachandrapuram@canfinhomes.com
వెబ్‌సైట్: www.canfinhomes.com CIN No. L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన**

**(స్థిరాస్తి కోసం) [(రూల్ 8(1)]**

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, కింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి **60 రోజులలోపు** ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ ఈ క్రింది తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి అమౌంట్ | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | **శ్రీ డీమోల్ కుమార్** తండ్రి డీమోల్ భూదయ్య చిరునామా : ఇంటి నెం.13-73 హనుమాన్ వీది నర్సాపూర్ గ్రామం & మండలం మెదక్, తెలంగాణ పిన్ కోడ్: 502313. | తెలంగాణ రాష్ట్రంలోని నర్సాపూర్ గ్రామం మరియు మెదక్ జిల్లా మండలంలో ఉన్న సర్వే నం. 73లో 148 చదరపు గజాలు లేదా 124.32 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నంబర్ 3/సి ఉన్న ఇంటి యొక్క యావత్తు. | 20-05-2025 | **20,81,882/-** ఇరవై లక్షల ఎనభై ఒక వేల ఎనిమిది వందల ఎనభై రెండు మాత్రమే | 21-08-2025 |
| 2 | **శ్రీమతి తెలుగు లక్ష్మి** భర్త తెలుగు సంగన్న శ్రీ తెలుగు సంగన్న తండ్రి తెలుగు ఆశన్న చిరునామా: ఇంటి నెం.3-45, యెల్గోయి(గ్రా), జహీరాబాద్(మం), సంగారెడ్డి (జి), పిన్ కోడ్: 502249 | తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, ఝరాసంగం మండలం, యెల్గోయ్ గ్రామం & గ్రామపంచాయతీలోని సర్వే నం. 31-7/ఎలోని మొత్తం విస్తీర్ణం ఎక. 0-01 1/2 గుంటల్లోని విస్తీర్ణం ఎక. 0-12 గుంటలు యొక్క యావత్తు. | 20-05-2025 | **21,70,823/-** ఇరవై ఒక లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల ఇరవై మూడు మాత్రమే | 21-08-2025 |
| 3 | **శ్రీ చాకలి సత్యనారాయణ** తండ్రి చాకలి నారాయణ శ్రీమతి చాకలి సంధ్య భర్త చాకలి సత్యనారాయణ చిరునామా: ఇంటి నెం.1-15, నల్తూరు (గ్రా), జిన్నారం (మం), సంగారెడ్డి(జి), %పిన్ కోడ్:502319. | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, నల్తూర్ గ్రామం & G.P. వద్ద విస్తీర్ణం 106.66 చదరపు గజాల విస్తీర్ణం, 400 చదరపు అడుగుల పునాది వైశాల్యం, A.C.C.తో కప్పబడిన పైకప్పు ఇంటి నంబర్ 3-3 యొక్క యావత్తు. | 20-05-2025 | **15,86,090/-** పదిహేను లక్షల ఎనభై ఆరు వేల తొంభై మాత్రమే | 21-08-2025 |
| 4 | **శ్రీ మీసాల ప్రభాకర్** తండ్రి మీసాల వీరయ్య శ్రీమతి చిటుకుల స్వర్ణ భర్త మీసాల ప్రభాకర్ రెసిడెన్షియల్ ఇంటి నం. నం 3 - 78 (అసెస్‌మెంట్ నం 284) 134 చదరపు గజాల విస్తీర్ణం, ఊట్ల గ్రామంలో ఉంది మరియు గ్రామ పంచాయతీ, జిన్నారం మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, ఊట్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 134 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస గృహం 3-78 (అసెస్‌మెంట్ నం. 284) యొక్క యావత్తు. | 20-05-2025 | **28,79,082/-** ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ఎనభై రెండు మాత్రమే | 21-08-2025 |
| 5 | **శ్రీ డప్పు జీతయ్య** తండ్రి మల్లయ్య రెసిడెన్షియల్ ఇంటి నం. 3-91/2A, 104 చదరపు గజాల విస్తీర్ణంలో 100 చ. అడుగుల బిల్టప్ ఏరియా అన్నారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. | తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలం, అన్నారం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న 100 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంలో 104 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస గృహం 3-91/2A నంబర్ యొక్క యావత్తు. | 20-05-2025 | **17,37,981/-** పదిహేడు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై ఒకటి మాత్రమే | 21-08-2025 |
| 6 | **శ్రీ బ్యాగరి పవన్ సాయి** తండ్రి బయ్యాగారి సురేందర్ శ్రీమతి బ్యాగారి శ్రావణి భర్త బ్యాగారి పవన్ సాయి చిరునామా: ఇంటి నం.1-99, కిష్టాయిపల్లె (గ్రా) జిన్నారం మండలం, సంగారెడ్డి జిల్లా, పిన్‌కోడ్: 502319. | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, గడ్డపోతారాం జి.పి. జిన్నారం మండలం పరిధిలోని కిష్టాయిపల్లె గ్రామంలో ఉన్న 110 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెసిడెన్షియల్ ఇంటి నం. 1-99 (అసెస్‌మెంట్ నం. 118) యొక్క యావత్తు. | 20-05-2025 | 19,81,464/- పంతొమ్మిది లక్షల ఎనభై ఒక వేల నాలుగు వందల అరవై నాలుగు మాత్రమే | 21-08-2025 |

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జీకి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేదీ: 26-08-2025
ప్రదేశం: సంగారెడ్డి

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.



इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD

**ఎ.ఎస్ రావు నగర్ బ్రాంచ్**
**ఎ.ఎస్ రావు నగర్, సికింద్రాబాద్**

స్వాధీనతా ప్రకటన

అనుబంధం-IV {రూల్-8(1)}

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

దిగువ సంతకందారు **ఇండియన్ బ్యాంక్** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13 (12) ప్రకారం రూల్ 3తో చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 అనుసరించి రుణగ్రహీత **శ్రీమతి కవిత బొల్లంపల్లి భర్త శ్రీనివాస్ రెడ్డి బొల్లంపల్లి మరియు శ్రీ శ్రీనివాస్ రెడ్డి బొల్లంపల్లి తండ్రి భూమి రెడ్డి బొల్లంపల్లి** వారు **ఇండియన్ బ్యాంక్, ఎఎస్‌రావు నగర్** బ్రాంచ్‌కు బకాయి ఉన్న **రూ. 25,63,803/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాల్సిందిగా **11/06/2025**న డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (4) కింద అతనికి / ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని **2025 ఆగస్టు 21**న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ. 25,63,803/- (రూ. ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి ఇండియన్ బ్యాంక్ ఛార్జీకి లోబడి ఉంటుంది.

**"సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలు మరియు సెక్యూరిటీలపై మీ విమోచన హక్కులతో వ్యవహరించే దాని కింద రూపొందించబడిన నిబంధనలను మేము దృష్టికి తీసుకురావడం జరిగింది.**

స్థిరాస్తి వివరణ

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, కాప్రా సర్కిల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500062 పరిధిలోని నాయకక్రాంతి నగర్ వద్ద ఉన్న సర్వే నెం.497 కింద 1430 చదరపు అడుగుల సూపర్ బిల్డప్ ఏరియాతో కూడిన ఫ్లాట్ నం.502 కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ ప్రాంగణం నెం.19-79/54 & 19-79/55లోని నివాస సముదాయం "రుక్మిణి రెసిడెన్సీ"లోని ఐదవ అంతస్తులో, ప్లాట్లు నెం.54 &55లో 58 చదరపు మీటర్లు లేదా 48.48 చదరపు మీటర్లు విభజించబడని వాటాతో, 600 చదరపు మీటర్లు లేదా 501.60 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, అందించిన పార్కింగ్ ప్రాంతంలో 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలంతో సహా, ఫ్లాట్ సరిహద్దు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, వెస్ట్: కారిడార్ & ఫ్లాట్ నెం.501

**1. ఆస్తి యజమాని: శ్రీమతి కవిత బొల్లంపల్లి భర్త శ్రీనివాస్ రెడ్డి బొల్లంపల్లి**
అస్సెట్ ఐడి: 200014439012

తేది: 21/08/2025 ప్రదేశం: ఎఎస్‌రావు నగర్ — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)

**జంగంపల్లి బ్రాంచ్**
**జంగంపల్లి**

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8 (6) నిబంధనతో చదివిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయు యునది ఏమనగా **గైనికాడి వెంకటయ్య తండ్రి జి. వెంకయ్య (రుణగ్రహీత) & శ్రీమతి గైనికాడి పద్మ భర్త శ్రీ గైనికాడి వెంకటయ్య (సహ-రుణగ్రహీత) & శ్రీ శెట్టిపల్లి శ్రీనివాసులు శర్మ (హామీదారు) వారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగంపల్లి బ్రాంచ్‌కు బకాయి ఉన్న రూ. 10,44,513.78/- (రూపాయలు పది లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల పదమూడు మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) + ముందు వడ్డీ రాబట్టుకునేందుకు** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జంగంపల్లి బ్రాంచ్ అధీకృత అధికారి ద్వారా **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని **11-09-2025**న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** విక్రయించడం జరుగుతుంది. రిజర్వ్ ధర **రూ. 13,60,000/-** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 1,36,000/-**

**రుణగ్రహీత: శ్రీ గైనికాడి వెంకయ్య తండ్రి జి. వెంకయ్య చిరునామా 1:** ఇం.నం. 4/3-45/1, సంగమేశ్వర్ కాలనీ, బాన్సువాడ-503187, జిల్లా-నిజామాబాద్, తెలంగాణ. **చిరునామా 2:** ఫ్లాట్ నం 2, రెండవ అంతస్తు, గురు రాఘవేంద్ర కాలనీ చిన్నమల్లారెడ్డి గ్రామం కామారెడ్డి మండలం తెలంగాణ 503102, మోబ్: 9440575118

**సహ-రుణగ్రహీత: శ్రీమతి గైనికాడి పద్మ భర్త శ్రీ గైనికాడి వెంకయ్య చిరునామా 1:** ఇం.నం. 4/3- 45/1, సంగమేశ్వర్ కాలనీ, బాన్సువాడ-503187, జిల్లా-నిజామాబాద్, తెలంగాణ. **చిరునామా 2:** ఫ్లాట్ నం. 2, రెండవ అంతస్తు, గురు రాఘవేంద్ర కాలనీ చిన్నమల్లారెడ్డి గ్రామం కామారెడ్డి మండలం తెలంగాణ 503102, మోబ్: 9440575118

**గ్యారంటర్: శ్రీ. శెట్టిపల్లి శ్రీనివాసులు శర్మ చిరునామా:** ప్లాట్ నెం 65 శ్రీ గురు రాఘవేంద్ర ఎన్‌క్లేవ్, రైల్వే గేట్ దగ్గర చిన్నమల్లారెడ్డి, కామారెడ్డి- 503123 తెలంగాణ

**సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: -** నిజామాబాద్ జిల్లా, నిజామాబాద్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా కామారెడ్డి జడ్.పి. & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, చిన్న మల్లారెడ్డి (V), కామారెడ్డి (MDL), G.P చిన్న మల్లారెడ్డి, పరిమితుల్లో ఉన్న "గురు రాఘవేంద్ర ఎన్‌క్లేవ్" సర్వే నెం 207/1, 207/2,207/3a, 207/3B, 207/4A, 207/4B, 207/5, 207/6, 207/7, 207/8A, 207/8B, 207/9, 208/7, 208/12, 208/13A, 208/13B, 208/13C, 208/15, 208/16, 208/20A, 208/23, 208/28, 208/29, 208/30, 208/32 & 208/33, G.P.L.P No. 10/2011/HRO ద్వారా ఆమోదించబడిన DTCPలో, రెసిడెన్షియల్ ఆర్‌సిసి రూఫ్డ్ ఫ్లాట్ నెం ఎస్ఎఫ్-2, రెండవ అంతస్తు, పశ్చిమ భాగం, విస్తీర్ణం 806.00 చదరపు అడుగులు, విభజించబడని 1/6 వాటాతో కూడిన సాధారణ ప్రాంతంతో సహా అంటే ఓపెన్ ప్లాట్ నెం 51పై నిర్మించిన 226.11 చదరపు గజాల మొత్తం ప్లాట్ ఏరియాలో 37.66 చదరపు గజాలు, సరిహద్దులుగా - **ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఫ్లాట్ నంబర్ SF-1 మరియు మెట్లు, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై

**సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు: తెలియదు**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అంటే www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అంటే https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

తేది: 25.08.2025
ప్రదేశం: జంగంపల్లి

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**చట్టం 8(6)/చట్టం 9(1) చట్టం (అమలు) నియమాలు 2002 కింద చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకపు నోటీసు**

దీనిని పైన పేర్కొన్న తేదీన E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారునికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క 8(6)/నియమం 9(1) నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

# సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించడం సరికాదు

**ఆ తీర్పులో నక్సలిజాన్ని సమర్థించినట్టు ఎక్కడా పేర్కొనలేదు**

**కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తప్పుగా అర్థం చేసుకోవడం దురదృష్టకరం**

**అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన ప్రముఖ సుప్రీంకోర్టు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 25(సాక్ష్యం): సల్వాజడుం రద్దు కేసులో సుప్రీం కోర్టు తీర్పును వక్రీకరించి మాట్లాడటం సరికాదని, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సుప్రీం తీర్పును తప్పుగా అర్థం చేసుకుంటున్నారని సుప్రీంకోర్టు, హైకోర్టులకు చెందిన ప్రముఖ విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ బెనర్జీ, జస్టిస్ అంజనా ప్రకాష్, జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ కైలాష్ గంభీర్, జస్టిస్ మదన్, జస్టిస్ జేసీ, జస్టిస్ కురియన్, జస్టిస్ విక్రమ్, జస్టిస్ ఏకే పట్నాయక్, జస్టిస్ గోపాల్ గౌడ, జస్టిస్ మురళీధర్, జస్టిస్ గోవింద్ మథుర్, జస్టిస్ చంద్రు, జస్టిస్ గోపాల్ రెడ్డి, జస్టిస్ కన్నన్, జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ మోహన్ గోపాల్, జస్టిస్ సీహెచ్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ రఘురామ్ ఓ ప్రకటనలో అమిత్ షా వ్యాఖ్యలను ఖండించారు. సల్వాజుడుం తీర్పు కేసులో నక్సలిజాన్ని గానీ, దాని భావజాలాన్నిగానీ ఎక్కడా సమర్థించినట్లు పేర్కొనలేదని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తరపున ప్రచారం కోసం అమిత్ షా అటువంటి వ్యాఖ్యలు చేయడం సహేతుకం కాదని తప్పుబట్టారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు గౌరవప్రదంగా, భావజాల కేంద్రీకృతంగా జరగాల్సిన ఎన్నికలని తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు వ్యక్తుల మధ్య జరగవని, అయినప్పటికీ అత్యున్నత పదవిలో ఉన్న హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దేశ న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఇది సుప్రీంకోర్టు న్యాయమూర్తులపైనా ప్రభావం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉపరాష్ట్రపతి ఎన్నికను గౌరవప్రదంగా భావించాలని, వ్యక్తిగత దూషణలు, పేరుపెట్టి అవమానించడం వంటి అసభ్య రాజకీయాలకు చోటు ఉండకూడదనీ హితవు పలికారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

**కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డా.నీలా సత్యనారాయణ**

కోదాడ ఆగస్టు 25: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా





సత్యనారాయణ అన్నారు. సోమవారం కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థినులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థినులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ ఇవ్వాలని ఆర్డీవో కి వినతి

కోదాడ ఆగస్టు 25( సాక్ష్యం) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల పై అవలంబిస్తున్న మొండి వైఖరిని విడాలని కోదాడ నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రేషన్ డీలర్లు చెల్లింస్తూ డీలర్లు అర్ధాకలితో అలమటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన అమలు చేసే సంక్షేమ పథకాల్లో కీలకమైనది ప్రజా పంపిణీ వ్యవస్థనే. రేషన్ డీలర్ల ద్వారా ప్రతినెల రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేస్తూ ప్రభుత్వానికి సానుకూల వాతావరణం గ్రామాల్లో నెలకొనేందుకు రేషన్ డీలర్లకు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కమిషన్లు వచ్చే విధంగా చూడాలని కోరారు..వినతిపత్రం ఇచ్చిన వారిలో డీలర్లు... తీగల అశోక్ కుమార్, గొల్లపూడి శ్రీనివాస్ ,కనమర్లపూడి శ్రీనివాసరావు, సాగర్ల శివరావు, ఏడుకొండలు, పూర్ణచంద్రరావు, రమణ, సరస్వతి ప్రసాద్ ,రాజేందర్, ఆంజనేయులు, సైదులు ,అనంతయ్య, కోటయ్య తదితరులు ఉన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరు

**టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేయండి**

**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**ఘనంగా కొమురంభీం-ఆసీఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ**

కొమురంభీం ఆసీఫాబాద్, ఆగస్టు25సాక్ష్యం): రాష్ట్రంలో జర్నలిస్టులకు అండగా నిలిచే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే)ను బలోపేతం చేయడంద్వారాజర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. సోమవారం కాగజ్ నగర్ లోని త్రిశూల్ పహాడ్ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకుఅండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల



సంక్షేమం కోసం పాటుపడుతున్న సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ సంఘం బలపడుతుందని, ఈ నేపథ్యంలో కొందరు అవగాహన లోపంతో ఫెడరేషన్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కొమురంభీం,ఆసీఫాబాద్ జిల్లాలో మరంత సభ్యత్వం పెంచి సంఘాన్ని బలమైన శక్తిగా తయారు చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులందరికి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్లు వేస్తూ కాలయాపన చేస్తున్నదని, ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. అధ్యక్షుడుగా వొడ్నాల వెంకన్న(సూర్య), ఉపాధ్యక్షులుగా ఫయాజ్(మున్సిఫ్), తెలివార్ మోహన్ (సూర్య ), హర్షద్ అలీ (చార్మినార్ ఎక్స్ ప్రెస్), జిల్లా కార్యదర్శిగా వంగరి ప్రవీణ్ (ప్రజా జ్యోతి), సంయుక్త కార్యదర్శులుగా కడారి శ్రీనివాస్ (ఒమేగా న్యూస్ ), తాజ్ ఖాన్ (సూర్య ), ఇంద్రసేన్ (తెహల్కా పవర్ ), కోశాధికారి గా అన్నబోయిన రాజు (నంది ధాత్రిక ), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేహరాజ్ హుస్సేన్ (హన్స్ ఇండియా), ఏ.నగేష్ (క్యూ న్యూస్ ), నేషనల్ కౌన్సిల్ మెంబెర్ గా ఈర్ల సునీల్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# ఒకేషనల్ కాలేజ్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా

## డిండి శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కళాశాలని సీల్ చేయవలసిందిగా డిమాండ్

డిండి, ఆగస్ట్ 25(సాక్ష్యం): శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ చదువుతున్న ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల జీవితాలల నిర్లక్ష్య వైఖరి సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశ అధ్యక్ష వహించిన డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ డిండి మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థుల జీవితాలతోటి చెలగాటమాడుతున్న కళాశాల యాజమాన్యం గత వారం రోజుల నుంచి విద్యార్థులు కళాశాలకు వస్తున్న సరే కళాశాల గేటు మూసి వేస్తూ వచ్చిన విద్యార్థులు వెనుకకు మళ్ళీ వెళ్ళిపోతున్నారు ఎందుకు అని అడిగిన ఏఐఎస్ఎఫ్ వాళ్లు ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం నాడు కళాశాల ముందు ధర్నా



నిర్వహించడం జరిగింది ఈ యొక్క కళాశాలలో స్కాలర్షిప్స్ రాలేదని విద్యార్థులను ఇబ్బంది పెడుతూ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు కళాశాల ఉపాధ్యాయులు, ఒకేషనల్ కళాశాలలో మూడు కోర్సులు ఉంటే 9 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన కళాశాలలో కేవలం ముగ్గురికి మాత్రమే పరిమితం చేస్తూ విద్యార్థులకు విద్యని బోధించకుండా తన ఇష్టానుసారంగా నడుచుకుంటున్న ఉపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ నెలకు ఒకసారి లేదా రెండుసార్లు కళాశాలకు వచ్చి విద్యార్థులకు పాఠాలు బోధించకుండా వెళ్ళిపోతుండు, విద్యార్థులు అడుగుతే వాళ్లని తిట్టడం ఇలాంటి కొన్ని కార్యక్రమాలు విద్యార్థులు భయపడే విధంగా ప్రవర్తిస్తున్న తీరు, అదేవిధంగా ఈ ఒక కళాశాలలో నీటి సౌకర్యం లేకుండా, టాయిలెట్ సమస్య విపరీతంగా పెరిగిపోవడం జరుగుతుంది, ఈ యొక్క కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి నెల నెల జీతాలు వేయకుండా ఒకరు ఒకరికి లక్ష నుంచి లక్షన్నర వరకు అఖిలు పెడుతూ ఉన్న వర్కర్స్ ని కూడా ఇబ్బంది పెట్టడం జరుగుతుంది, కళాశాల బిల్డింగ్ రెంటు ఇవ్వకుండా తప్పించుకుంట తిరుగుతున్న ప్రిన్సిపాల్, ఈ విధంగా కళాశాల కొనసాగితే విద్యార్థుల జీవితాలు అస్తవ్యస్తం అయ్యే విధముగా ఉంది కాబట్టి తక్షణమే ఉన్నత విద్య అధికారులు, కలెక్టర్ గారు స్పందించి విద్యార్థుల జీవితాలు క్రమ పద్ధతిలో పెట్టే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది, లేని క్రమంలో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదు అని తేల్చి చెప్పడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కళాశాల విద్యార్థులు, కళ్యాణ్, పవన్ రాజు సాయి శిల్పా శిరీష శివాని తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి: బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మైళా నరసింహ

### స్థానిక సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం వద్ద బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

చిట్యాల, ఆగస్టు 25(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంతో గ్రామాలు సమస్యలకు నిలయాలుగా మారాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మైలా నరసింహ అన్నారు. చిట్యాల పట్టణంలో గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి మండల అధ్యక్షుడు పీక వెంకన్న ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కృష్ణ నాయక్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్ పనులు పూర్తి చేయాలి అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్లో తరలించి దందా చేసి రైతులకు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని అన్నారు.




గ్రామాలలో లింక్ రోడ్లు దెబ్బతిని రవాణాకు తీవ్ర ఇబ్బంది అవుతుంది ముఖ్యంగా ప్రభుత్వాసుపత్రులలో పూర్తిస్థాయి సిబ్బంది లేక పేద ప్రజల కు వైద్యం అందుబాటులో లేకుండా పోయింది తక్షణమే కొత్త పెన్షన్స్ ఇవ్వాలని, గ్రామాలలో వీధిలైట్లు లేక కుక్కలు, దొంగల భయం పెరిగిపోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నుండి వచ్చిన పథకాల తో కాలం వెల్లబుచ్చుతున్నారని అన్నారు. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం కావాలంటే త్వరలో స్థానిక సంస్థలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ, గోపాల్ రెడ్డి,పోలిమిర నరసింహ,ఆకుల వెంకన్న,నీల నరసింహ,తిరుమలేష్,ఉయ్యాల లింగస్వామి,చిరబోయిన లింగస్వామి,ప్రభాకర్,మైలా పరమేష్,రాచకొండ మల్లేష్, రాచకొండ నరేష్,సోమగోని నరసింహ,మహేష్,అశోక్ గౌడ్, సాయి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదివేలు ఆర్థిక సహాయం అందించిన ప్రతాపగిరి ప్రసాద్

వరంగల్, ఆగష్టు25 ( సాక్ష్యం న్యూస్ ): తల్లిదండ్రులను కోల్పోయిన బాధిత కుటుంబానికి వరంగల్



ఆప్తాలమిక్ ఆఫీసర్ , రాష్ట్ర ఆప్తాలమిక్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ప్రతాపగిరి ప్రసాద్ తన వంతు సహాయంగా రూ పదివేలు ఆర్థిక సహాయం అందించారు.వర్ధన్నపేట టీంలో ఆర్ బీఎస్ కె ఏఎన్ ఎం గా పనిచేస్తున్న దుబ్బ గ్రేసమ్మ (50) శుక్రవారం రాత్రి గుండెపోటు చనిపోయింది. పిల్లల చిన్నతనంలో భర్త చనిపోయాడు. ఇద్దరు పిల్లలు చదువుకుంటున్నారు.తల్లి తండ్రి ని కోల్పోయిన అనాథ పిల్లలకు అసరాగా ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్ తన వంతు సహాయంగా రూ పదివేలు ఆర్థిక సహాయం అందించారు.

# మట్టి విగ్రహాలతో.. పర్యావరణ పరిరక్షణ

**- భారత్ సేవా సహకారఫోరం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ - తెలంగాణ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**

చౌటుప్పల్ ఆగస్టు 25 (సాక్ష్యం) వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి విగ్రహాలు ప్రతిష్టించడంతో.. పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలంగాణ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ట్రినిటీ హై స్కూల్ వద్ద భారత్ సేవా సహకారఫోరం చౌటుప్పల ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ సౌజన్యంతో, బి ఎస్ ఎస్ ఎఫ్ ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో ఉచిత మట్టి



విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. మట్టి విగ్రహాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ప్రజలంతా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. భారత్ సేవ సహకార ఫోరం సంస్థ చౌటుప్పల్ ప్రాంతంలో కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజాసేవలో ముందుండాలని కోరారు. కార్యక్రమాన్ని నిర్వహించిన బి.ఎస్.ఎస్ ఎఫ్ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల, కేబుల్ అధినేత పోలోజు శ్రీనివాస చారి - శ్రీలత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

– ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రావణ్ కుమార్



**నర్సంపేట ఆగస్టు25( సాక్ష్యం న్యూస్ ) :** విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నదనిఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రావణ్ కుమార్ విమర్శించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నర్సంపేట శాఖ అద్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యరంగ సమస్యల తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యరంగాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారన్నారు. ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారన్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ ఎంత అవసరం ఉంటాయి అలాంటి వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ గద్దెనెక్కిన తరువాత విద్యార్థులు గుర్తురావడంలేదన్నారు. రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సంతోష్ ఓం ప్రకాష్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ 107 వ జయంతి వేడుకలు



**సికింద్రాబాద్, ఆగస్టు 25 (సాక్ష్యం)** బిసిల సామాజికన్యాయానికి ప్రాతిపాదిక లభించడానికి, బిసిల రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా ప్రారంభం కావడానికి మార్గం సుగమం కావడానికి, దేశంలోని సగం జనాభా బతుకులు మెరుగు పరుచుకోవడానికి, రాజకీయాలను ప్రభావితం చేయడానికి ఆసరా దొరకడానికి ఆద్యుడు మరియు బిసిల ఆరాధ్యుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ అన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీపీ మండల్ జయంతి వేడుకలలో ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర శాసనసభ్యునిగా, కౌన్సిల్ సభ్యునిగా, ముఖ్యమంత్రిగా, నాలుగు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన ఉత్తమ పార్లమెంటేరియన్ బీపీ మండల్ గారు తాను నమ్మిన సిద్ధాంతం కొరకు, ఆశయసాధన కోసం పదవులను సైతం త్యజించడానికి వెనుకాడలేదని అన్నారు. బీపీ మండల్ గారు మండల్ కమీషన్ చైర్మన్ గా చేసిన 40 సిఫార్సులలో 39 సిఫార్సులు ఇప్పటికీ అమలు కాలేదని, కేవలం 1 సిఫార్సు మాత్రమే అసంపూర్తిగా అమలౌతుందని, దాని ప్రకారం 27% రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగాల్లో ఒబిసిల ప్రాతినిధ్యం తక్కువగానే ఉందని, కేంద్రీయ విద్యా సంస్థల్లో 2007 నుంచే ఒబిసి/ బిసి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, సివిల్ సర్వీస్ ఒబిసి/బిసిలకు ఇప్పటి వరకు 2.5%మాత్రమే అవకాశాలు లభించాయని, కేంద్ర ప్రభుత్వంలో 89 మంది సెక్రెటరీల్లో ఒబిసిలు / బిసిలుఒక్కరూ లేరని, 93 మంది అడిషనల్ సెక్రెటరీల్లోబిసిలు/ బిసిలు ఒక్కరూ లేరని, 275 మంది జాయింట్ సెక్రెటరీల్లోలో ఒబిసిలు 19 మందిమాత్రమే ఉన్నారని అన్నారు. బిసి కులాలు ఇప్పటికీ కుల దూషణకు గురి అవుతూనే ఉన్నాయని, పార్లమెంట్లో ఒబిసిల ప్రాతినిధ్యం 50% ఉండాలని కానీ 18% మాత్రమే ఉందని అన్నారు. ప్రభుత్వ సేవలు, ప్రభుత్వరంగ సంస్థల్లో ఉపాధికల్పించే విభాగాలను ప్రైవేటుపరం చేస్తూ రిజర్వేషన్లకు పరోక్షంగా తిలోదకాలిస్తున్నారని, సెంట్రల్ యూనివర్సిటీలలో, హయ్యర్ ఎడ్యుకేషన్లో, కేంద్రప్రభుత్వ విద్యా సంస్థలు అయిన ఐఐటి, ఐఐఎం మొదలైనవాటిలో ఒబిసి కోటా సక్రమంగా అమలుకావడం లేదని అన్నారు.బిపి మండల్ సిఫార్సులతో వి పి సింగ్ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తే, అవి నేడు ప్రభుత్వాల చర్యల వల్ల నిర్వీర్యం కాబడుతున్నాయని, బిపి మండల్ జయంతి సందర్భంగానైనా రాజ్యాంగపరంగా మన హక్కులను గుర్తెరిగి వాటిని సాధించుకోవలసిన బాధ్యత బీసీ బిడ్డలందరిపైన ఉందని అన్నారు. అప్పుడే బీపీ మండల్ గారికి ఘనమైన నివాళులు అర్పించినవారము, వారి ఆశయాలను సాధించినవారము అవుతామని అన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం బీసీ ల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన ద్వారా అసెంబ్లీ ఆమోదంతో పంపినటి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, సురేష్, గణేష్, సురేష్, మహేష్, సూరి, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్లో కిషోర్ రక్ష హెల్త్ క్యాంప్







**ఖానాపురం ఆగస్టు 25 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని సైనిక్ స్కూల్ లో సోమవారం కిషోర్ రక్ష హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. హెల్త్ క్యాంప్ లో భాగంగా ఖానాపురం మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ కల్పన , డాక్టర్ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య ,ల్యాబ్ టెక్నీషియన్ నవీన్ వారి బృందం దామోదర్ రెడ్డి, భాస్కర్, రమ్య ,విజయరాణి, అన్నపూర్ణ ,దివ్య లు పాల్గొని విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో భాగంగా విద్యార్థుల బ్లడ్ గ్రూపింగ్, హార్ట్ అండ్ పల్స్ రేట్,హెచ్ బి పర్సంటేజ్, బ్లడ్ ప్రెషర్, విజన్, హైట్ అండ్ వెయిట్ ల మెజర్మెంట్ తో పాటు విద్యార్థి యొక్క ఆరోగ్య సంబంధిత హిస్టరీ ని కిషోర్ రక్ష కార్డులో రికార్డ్ చేసి, విద్యార్థులకు అవసరమైనటువంటి మందులు ఉచితంగా అందజేశారు. అవసరమైన వారికి ఉన్నతస్థాయి హాస్పిటల్స్ కి రిఫరల్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం పాఠశాలలోని అందరు విద్యార్థులను పరీక్షించేంతవరకు ప్రతిరోజు సుమారుగా ఒక వారం రోజుల వరకు కొనసాగుతుందని తెలియజేశారు. తమ విద్యార్థులకు కిషోర్ రక్ష అవకాశాన్ని కల్పించిన గౌరవ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ,డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు ,తమ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రేణుకా దేవి లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఎన్ఎం సంతోష్ , పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' భద్రత అవార్డులను 11 మంది రైల్వే ఉద్యోగులకు అందజేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ






**సికింద్రాబాద్, ఆగస్టు 25 (సాక్ష్యం)** రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జనరల్ మేనేజర్. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ సోమవారం సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశంలో జులై 2025 నెలకు గాను 11మంది ఉద్యోగులకు "ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. సిబ్బంది అసురక్షిత పరిస్థితులను నివారిస్తూ తమ విధి నిర్వహణలో చురుకుదనం మరియు అంకితభావాన్ని ప్రదర్శించినందుకుగాను ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ అవార్డులు ఇవ్వబడతాయి. ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 11 మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు అసురక్షిత పరిస్థితులను నివారించడంలో సకాలంలో చర్యలు తీసుకున్నందుకుగాను హైదరాబాద్ డివిజన్ 02 , గుంటూరు డివిజన్- 04 విజయవాడ డివిజన్-04 మరియు గుంతకల్లు డివిజన్-01 "ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, పాయింట్స్ ఉమెన్, గేట్‌మ్యాన్ మరియు ట్రైన్ మేనేజర్ వంటి వివిధ వర్గాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. తమ విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తించడంలో విధి పట్ల వారికి ఉన్న అంకితభావానికి అభినందించారు. ఈ అవార్డులు ఇతర ఉద్యోగులను మరింత అప్రమత్తంగా ఉండటానికి మరియు రైలు కార్యకలాపాలలో సురక్షితంగా ఉండేలా నిజాయితీగా పనిచేయడానికి ప్రేరేపిస్తాయని ఆయన పేర్కొన్నారు.సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.)లో భాగంగా జోన్‌లో చేపట్టిన స్టేషన్ పునరాభివృద్ధి పనులను అమలు చేయడంలో ఖచ్చితంగా పాటించాల్సిన భద్రతా మార్గదర్శకాలపై వివరణాత్మకంగా సమీక్ష నిర్వహించారు. ప్రయాణీకులు రైళ్లు ఎక్కేటప్పుడు, స్టేషన్ ప్రాంగణం నుండి నిష్క్రమించే సమయంలో వారికి మరింత భద్రత కల్పించడానికి పునరాభివృద్ధి పనులకు సంబంధించిన భద్రతా విధానాలను కచ్చితంగా పాటించాలని డివిజనల్ రైల్వేమేనేజర్లను ఆదేశించారు. జనరల్ మేనేజర్ వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, స్టేషన్ ప్రాంగణంలో పనిచేసే భారీ సామగ్రిని మోసుకెళ్లే వాహనాలు మరియు క్రేన్ల కదలికతో సహా నిర్మాణ కార్యకలాపాలలో అనుసరించాల్సిన అన్ని భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జోన్ వ్యాప్తంగా లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద అనుసరిస్తున్న భద్రతా జాగ్రత్తలను సంజయ్ కుమార్ సమీక్షించారు. ప్రమాదానికి గురి అవడానికి అవకాశం ఉన్న గుర్తించబడిన లెవెల్ క్రాసింగ్ గేట్లపై ఆయన ప్రత్యేక దృష్టి సారించాలని క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, సిబ్బందికి సలహా ఇవ్వాలని మరియు అన్ని భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రైలు కదలికకు ప్రమాదం కలిగేలా నిబంధన లకు విరుద్ధంగా నడిచే నాలుగు చక్రాల వాహనాల రాకపోకలను ఇతర రోడ్డు ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ఇంటర్‌లాకింగ్ లేని అన్ని (ఎన్.ఐ.) గేట్ల వద్ద భద్రతను నిర్ధారించాలని ఆయన ఆదేశించారు. అన్ని ఎన్.ఐ లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద వాయిస్ లాగర్‌లను ఏర్పాటు చేయాలని కూడా ఆయన ఆదేశించారు. అన్ని సున్నిత ప్రదేశాల పర్యవేక్షణను ముమ్మరం చేయాలని మరియు భద్రతపై క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని కూడా ఆయన ఆదేశించారు. ట్రాక్ భద్రతపై చర్చించిన ఆయన, రైలు కార్యకలాపాలలో సమయపాలన కోల్పోకుండా మరింత భద్రతను నిర్ధారించడానికి ట్రాక్ భద్రతను బలోపేతం చేయడానికి పనిచేసే ట్రాక్ యంత్రాలు మరియు టవర్ కార్ల యొక్క వినియోగం కోసం ఉత్తమ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తరువాత జనరల్ మేనేజర్ పార్శిల్ వ్యాన్లను లోడ్ చేయడంలో తీసుకోవలసిన భద్రతపై సమీక్షించారు. పార్శిల్‌లను లోడ్ చేయడంలో భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిషేధించబడిన,నిషిద్ధ వస్తువులపై అప్రమత్తంగా ఉండాలని సున్నితమైన వస్తువులను బుక్ చేసుకునేటప్పుడు ప్రత్యేక ప్యాకేజీని నిర్ధారించుకోవాలని తెలియజేశారు.

# పారిశుధ్య లోపం వల్ల పట్టణ వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు

రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు
వైద్యులు ప్రతి గ్రామంలో పర్యటించి వైద్య సేవలు అందించాలి
ఇన్చార్జి గుగులోతు దేవిక – గ్రామాలలో వీధి లైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
వెంటనే గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి
మరిపెడ మండల భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గ్రామాలలో స్థానిక సమస్యల మీద మరిపెడ మండల ఎమ్మార్వో వినతి పత్రం ఇచ్చిన మరిపెడ మండల భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న గ్రామ కాలనీ వాసులు పారిశుధ్య లోపం వల్ల పట్టణ గ్రామీణ వాసులు కనీసం ఇంట్లో నుండి బయటికి రాలేని పరిస్థితి ఉంది గ్రామాలలో నీటి సమస్య సరియైన సమయంలో నీళ్ళు రాక నీళ్ళు వచ్చినా నల్లా నీరుతో వర్షపు నీరు కలుషితమై ప్రజలు విషజ్వరాలతో ఇబ్బంది పడకుండా అధికారులు వైద్యులు ప్రతి గ్రామంలో పర్యటించి వైద్య సేవలు అందించాలి గ్రామాలలో వీధి లైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కొత్తగా కొన్ని గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి గ్రామాలలో సీసీ రోడ్లు లేక ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి మండల మొత్తం గ్రామాలలో చెరువులు అన్యాయానికి గురి అవుతున్నాయని. వెంటనే చెరువులకు రక్షణ కల్పించి చెరువుల్లో నీరు నిల్వ ఉంచి రైతులకు పంట నీరు అందించాలి ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రనాయకులు గాదె రాంబాబు, ఇన్చార్జి గుగులోతు దేవిక, జిల్లా కార్యదర్శి పాల్వాయి మమత టౌన్ అధ్యక్షురాలు భూక్యా మంగమ్మ, జిల్లా నాయకులు, పాల్వాయి భాస్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్, భూక్యా సుధాకర్, గుగలోతు శంకర్ నాయక, మండల నాయకులు తప్పట్ల రామన్న జరుపుల సురేష్ గంధసిరి వెంకన్న ఆబోతు రమేష్ బానోతు సాయికుమార్ వోర రాజేష్ నందారపు రమేష్ గుగులలోతు శ్రీనివాస్ జక్కుల నాగరాజు బొమ్మనపల్లి నాగరాజు లూనావతు హుస్సేన్ భూక్యా అనీల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

– తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ – భద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం – సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై సతీష్ గౌడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణం, మండలంలో గణేష్ మండపాల ఏర్పాటు,నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ పోలీస్ పోర్టల్.టిఎస్ పోలీస్.గౌట్.ఇన్ https://policeportal.tspolice.gov.inందు ధరఖాస్తు చేసుకోవాలని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ సీఐ.రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై సతీష్ గౌడ్, తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ నందు అనుమతులు తీసుకోవడం వల్ల మండపాల ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనే పూర్తి సమాచారం పోలీసు శాఖ వద్ద



ఉంటుందని నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు పోలీసు భద్రత కల్పించడం సులభంగా ఉంటుందన్నారు.మండపం నిర్వహణ,మండపంనకు సంబంధించిన సమాచారం సులభతరం అవుతుందని తద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు.పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దయనంద్, తాసిల్దార్ కృష్ణవేణి, మండలంలోని పలు గ్రామాల్లో నీ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం ఓటు హక్కును హరిస్తోంది

– మీనాక్షి నటరాజన్ ధ్వజం

**వరంగల్ (సాక్ష్యం న్యూస్ ) :** బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని కాంగ్రెస్ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ఓటు హక్కును హరిస్తోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఉద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేశారని గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా రిజర్వేషన్లపై పోరాడారన్నారు. సోమవారం వరంగల్ జిల్లా ఇల్లంద నుంచి వర్ధన్నపేట వరకు జనహిత పాదయాత్ర సాగింది. ఈపాదయాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ లో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. రాష్ట్రపతి అభ్యర్థిగా ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని కూడా అమిత్ షా, బీజే నేతలు విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. జనహిత పాదయాత్రలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నామని వెల్లడించారు. తమ ప్రభుత్వ పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. ఓటు చోరీపై రాహుల్ గాంధీ ఉద్యమిస్తున్నారని నొక్కిచెప్పారు. ఓటు వేయడం మన హక్కు. కానీ ఆ హక్కును హరిస్తే ఏం చేయాలని ప్రశ్నించారు. బీహార్ లో ఓటర్ల జాబితా నుంచి ఓట్లు గల్లంతు ఎందుకయ్యాయని కేంద్రాన్ని నిలదీశారు. రాహుల్ గాంధీ ఎక్కడకు వెళ్లిన తెలంగాణ మోడల్ గురించే మాట్లాడుతున్నారని మీనాక్షి నటరాజన్ తెలిపారు.



# చలో వర్ధన్నపేట జనహిత యాత్రకు భారీగా బయలుదేరిన మరిపెడ మండల కాంగ్రెస్ నాయకులు

– మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో చలో వర్ధన్నపేట జనహిత యాత్రకు మరిపెడ మున్సిపాలిటీ నుంచి పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన సుమారుగా 100 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీగా తరలి వెళ్లారు . ఈ కార్యక్రమంలో మరిపెడ మండల, జిల్లాకాంగ్రెస్ నాయకులగంధసిరి అంబరీష,బానోత్ రామ్ లాల్, శ్రీపాల్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ నాయకులు రవికాంత్, అప్సర్, బోడ రవి,జాటోత్ సురేష్, షేక్ అక్బర్, గుండ గాని వెంకన్న, సయ్యద్ సర్వర్, షేక్ యాకుబ్, పాషా,బంక ప్రమోద్, అల్వాల ఉప్పలయ్య, బోర గంగయ్య, అనంతగిరి రవి, జాటోత్ లక్ష్మణ్ నాయక్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,కారంపూడి ఉపేందర్, కోడిగుడ్ల సోమన్న, మోహన్, ఇస్లావత్ తిరుపతి,బాసిపొంగు సైదులు, రెంటాలశ్రీను, బానోతు చిన్న బోడ రమేష్, ఇస్లావత్ వీరోజి, తురక ఎల్లయ్య, భాష పొంగు సిద్దయ్య, బానోతు సుమన్, బానోతు బాల్య, దసురు, అలువాల శీను, అచ్చ శీను, గుండ గాని వెంకన్న,శ్రీనివాస్, బోడ శంకర్,బోడ రమేష్, గంధసిరి బిక్షపతి, బానోతు కసనా, విజయ్, రవి, కరుణాకర్,వెంకట్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

**పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**

**అధికారులతో సమీక్షించిన మంత్రులు**

**ఎప్పటికప్పుడు సరఫరాచేస్తున్నామన్న అచ్చన్న**

అమరావతి,ఆగస్ట్25(సాక్ష్యం): రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉ ఒడదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం (ఈ౹షసశ ఏ÷ఎష) ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని వివరించారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని



అన్నారు. మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు ఉ ంటాయని హెచ్చరించారు. నల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మరోవైపు.. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, అమిలీనేని సురేంద్ర బాబు, పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో యూరియా కొరతపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ఏడాది కంటే ఈ సంవత్సరం ప్రభుత్వం అనంతపురం జిల్లాకు 5000 టన్నులు ఎక్కువగా మంజూరు చేసిందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ప్రతిపాదనలను ఎందుకు పంపించారని ఫైర్ అయ్యారు. సాగు విస్తీర్ణం తగ్గినా ఎందుకు యూరియా కొరత వస్తోందని నిలదీశారు. తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూరియా పక్కదారి పట్టిందనే ఆరోపణల్లో వాస్తవం ఎంత అని ప్రశ్నించారు. సొసైటీ-ల్లో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

## సంక్షేమ విద్యార్థులకు స్కార్ అండ

### ప్రతిభ చాటిన విద్యార్థులకు లక్ష చెక్కు

అమరావతి,ఆగస్ట్25(సాక్ష్యం): వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుందని.. మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు ఇటీవల సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయని చెప్పారు. ఐఐటీ-, నిట్, నీట్‌లో ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీఎం చంద్రబాబును సోమవారం కలిశారు. ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా సీఎం రూ.లక్ష చెక్కుతో పాటు జ్ఞాపికను అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ నీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ-, నిట్, నీట్‌లో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు- సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా వారు తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం, జ్ఞాపిక అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీ--నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు- చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలోని అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నానని సీఎం పేర్కొన్నారు.

## తిరుపతిని మెగాసిటీగా మార్చే యత్నం

### మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

తిరుపతి,ఆగస్ట్25(సాక్ష్యం): తుడా టవర్స్‌ను జూన్ ఆఖరు నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎపి పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా మార్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నిర్మాణాల అనుమతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా టౌన్‌ఎ÷-లానింగ్ నిబంధనలను సరళతరం చేశాం. నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేసుకుంటే అందరికీ మంచిది.తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్రమపద్ధతి లేకుండా టౌన్ ప్లానింగ్ చేశారని విమర్శించారు. ఓ పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టగా.. లేఔట్స్, భవనాలు ఇష్టమొచ్చినట్లు నిర్మించినట్లు- అందులో తేలిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. టీ-డీఆర్ బాండ్లు రాష్ట్రంలో ప్రధాన సమస్య. తణుకులో రూ.50 కోట్ల విలువైన బాండ్లను రూ.750 కోట్లకే జారీ చేశారు.. తిరుపతిలో 1077 బాండ్లు వచ్చాయి. వీటిలో 709 మంజూరు చేశారు.. ఇంకా 368 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో న్యాయపరమైన సమస్యలతో 59 ఉన్నాయి. రాష్ట్రంలో విశాఖ, గుంటూరు, తిరుపతిలో ఎక్కువ టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని వీలైనంత తొందరగా క్లియర్ చేస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

## రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన నాదెండ్ల

### చౌకబియ్యం దుర్వినయోగం అరికడతామన్న మంత్రి

విజయవాడ,ఆగస్ట్25(సాక్ష్యం): ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి నాదెండంల మనోహర్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం అని అన్నారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం. భవిష్యత్తులో రేషన్ దుకాణాల ద్వారా గోధుమలూ అందజేస్తాం. డీలర్ల వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునికీకరిస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 29,797 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రజల అవసరాల దృష్ట్యా వీటి సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సబ్ డిపోల ఏర్పాటు-కు కార్యాచరణ తయారు చేస్తున్నాం అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## గాజువాకలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన పల్లా

విశాఖపట్నం,ఆగస్ట్25(సాక్ష్యం): స్మార్ట్ నాయకుడు నారా లోకేష్ అని.. స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రశంసించారు. సోమవారం విశాఖపట్నంలోని కొత్త గాజువాక 66వ వార్డ్ కనితి రోడ్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ఏపీ వ్యాప్తంగా చేపట్టామని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డుపై ఆ నాయకుడు బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డులపై, భూముల పట్టాలపై రాజముద్ర ఉండాలి తప్పా నాయకుల బొమ్మలు ఉండకూడదని ఆకాంక్షించారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదవాడికి ఇచ్చిన రేషన్ సరుకులు వృథా చేయకూడదని కోరారు. రేషన్ సరుకులు పాదదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. మరోవైపు.. క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ. 8 కోట్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు జారీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోటి 46 లక్షల 21 వేల 223 క్యూఆర్ ఆధారిత స్మార్ట్ కార్డుల తయారీ, పంపిణీకి నిధులు జారీ చేసింది. ఒక్కోస్మార్ట్ రేషన్ కార్డు తయారీకి రూ. 4. 66 ఖర్చు అవుతోందని ఆదేశాల్లో ప్రభుత్వం తెలిపింది. తదుపరి చర్యలు తీసుకోవాలని సివిల్ సఎ÷-లాయీస్ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉ త్తర్వులను ఎక్స్ అఫిషియో కార్యదర్శి సౌరబ్ గౌర్ జారీ చేశారు.

## పర్యాటకంగా కోనసీమ అభివృద్ధికి కృషి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

అమలాపురం,ఆగస్ట్25(సాక్ష్యం): పర్యాటకంగా కోనసీమ మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముందని బిజెప రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఇక్కడ వనరులు ఉన్నాయని, గత ఐదేళ్లలో అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు అభివృద్ధి విషయంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. అమలాపురంలో చాయ్ పే చర్చ, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. కేరళ తరహాలో కోనసీమ ప్రాంతంలో అభివృద్ధి జరిగేలా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుంది. కోనసీమకు రైల్వే లైన్ లేకపోవడం దురదృష్టకరం. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ఉన్న సమయంలో రైల్వే లైన్‌కు సర్వే జరిగింది. కొంకణ్ రైల్వే తరహాలో ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటు-ంది. -టె-ంపుల్ టూరిజం అభివృద్ధి చేసే అంశంపై దేవాదాయశాఖ దృష్టిపెట్టాల్సిన అవసరముంది. మనం ఆత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయాలి. స్వదేశీ వస్తువుల కొనుగోలు పెరగాలి. ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటు-ంది. సీఎం చంద్రబాబు ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ అన్నారు.



# ఫోటో లేని వార్త వెలుగులేని దివిటీ

## ఫోటోలు వేయి భావాల లాజిక్స్ ఫోటో ప్రదర్శనలో కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ,ఆగస్ట్25(సాక్ష్యం):



ఫోటో లేని వార్తా పత్రిక వెలుగు లేని దివిటీ లాంటిదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి అన్నారు. ఫోటోగ్రాఫర్ ఒక్క క్లిక్‌తో కెమెరాలో బంధించే ఛాయాచిత్రం వేయి భావాల లాజిక్ అని అన్నారు. ఫోటోలు ఎన్నో మధురానుభూతులకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని, ఛాయాచిత్రం చూడటంతోనే సగం వార్తా సారాంశం పాఠకులకు అర్థమయిపోతుందని అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు-చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ పి.ప్రసాద్ సేకరించిన పురాతన అరుదైన కెమెరాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సమావేశంలో కలెక్టర్ జి.లక్ష్మిశ మాట్లాడుతూ మధురానుభూతులను ఫోటోల రూపంలో భావితరాలకు అందించేందుకు వీలుంటు-ందని.. ఫోటోలు అనేవి తరతరాలకు విజ్ఞాన వారధులని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఏది చేసినా వినూత్నంగా చేయాలని ప్రోత్సహిస్తుంటారని, విలువైన వనరుల సృష్టి జరగాలని ఆకాంక్షిస్తారని.. ఫొటోగ్రఫీ పోటీ-ల నిర్వహణ ద్వారా ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించి.. కొత్త ఉత్తేజంతో వారు ముందడుగు వేసేలా దోహదపడతాయన్నారు. ఎన్‌టీ-ఆర్ జిల్లా ఆర్థిక రంగానికి దాదాపు 67 శాతం సేవా రంగం ద్వారా లభిస్తోందని.. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా సేవా రంగం మరింత పురోగతి సాధించేందుకు వీలుంటుందన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని.. ఛాయాచిత్రాల విజ్ఞాన సారథులు అయిన ఫోటోగ్రాఫర్లు కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ఈ పోటీ-లు ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు- కలెక్టర్ డా. జి.లక్ష్మిశ పేర్కొన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు, ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించేందుకు వివిధ రకాల ఇతివృత్తాలతో ఫోటోగ్రఫీ పోటీ-లు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని.. విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు- పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నా వాటిని ఎదుర్కొంటూ ఫోటోగ్రాఫర్లు విజయవంతంగా ముందుకెళు ్తన్నారని.. వృత్తి జీవితానికి వన్నె తెస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత చక్రపాణిలు ఫోటోగ్రఫీ పోటీ-ల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి సత్కరించారు.

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

### చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం

అమరావతి,ఆగస్ట్25(సాక్ష్యం): వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం



నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు- చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు-చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు- ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది మంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు-చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉ ంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# లేడీడాన్ అరుణ ఫోన్‌లో గుట్టు

## రట్టు చేసేందుకు పోలీసుల యత్నం

నెల్లూరు,ఆగస్ట్25(సాక్ష్యం): జిల్లాకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి స్వాధీనం చేసుకన్న ఫోన్లు ద్వారా మరింత గట్టు రట్టు అయ్యే అవకాశం ఉందని




పోలీసులు భావిస్తున్నారు. ఎవరి గుట్టు ఎప్పుడు బయట పడుతుందనేది టెన్షన్‌లో వారంతా ఉన్నట్లు చర్చ అయితే సాగుతోంది. మరోవైపు అరుణ అరెస్ట్ కావడంతో.. ఆమె చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే అమె వల్ల బాధితులుగా మారిన వారు.. పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఆ క్రమంలో అరుణపై నెల్లూరు జిల్లాలోని కోవూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. ఆమె ఫోన్లలో కొంత మంది ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధుల ఆడియో వీడియో రికార్డులతోపాటు- వందల కొద్ది ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్‌లోనే ఉన్నట్లు- వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్లను తెరిపించి.. వాటిలోని సమాచారాన్ని వెలికి తీయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకు కోర్టు అనుమతి తీసుకుని.. వాటిని ఆమె సమక్షంలోనే తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వారిలో అలజడి ప్రారంభమైనట్లు- తెలుస్తోంది. అదీకాక.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఫోన్లలో మాట్లాడినప్పుడు.. వారి వాయిస్ రికార్డు చేయడంతోపాటు- వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవడం ఆమెకు అలవాటని అరుణ సన్నిహితులు చెబుతున్నారు. అయితే గతంలో ఇలా తీసిన వీడియో, ఆడియోల ద్వారా పలువురిపై ఉ న్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసినట్లు- ఒక చర్చ సైతం ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కొనసాగుతోంది. అంతేకాకుండా.. అరుణకు వెన్నుదన్నుగా నిలిచిందెవరు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? తదితర అంశాల గుట్టు-తేల్చేందుకు పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆ క్రమంలో గత రెండేళ్లకు సంబంధించిన ఆమె కాల్ డీ-టె-యిల్‌ను తెప్పించి విశ్లేషించారు. అందులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు- తెలిస్తోంది. ఆ క్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ప్రముఖుడితో ఆమె తరచూగా సంభాషణలు జరిపినట్లు- పోలీసులు గుర్తించారు. అతడు కారణంగానే శ్రీకాంత్ జైలు నుంచి పేరోల్‌పై విడుదలైనట్లు- పోలీసులు కనుగొన్నారు.

# రఘురామపై కానిస్టేబుల్ కేసు

## ఉపసంహరణకు అంగీకరంతో కొట్టివేత

న్యూఢిల్లీ,ఆగస్ట్25(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పువెలువరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించు కోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకే మహేశ్వరి ధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తున్నట్లు- తీర్పు ఇచ్చింది.కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్‌లోని రఘురామకృష్ణంరాజు నివాసం వద్ద ఎస్‌కే ఫరూక్ బాషా అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. ఆయన భద్రతా సిబ్బంది పిలిచి విచారించారు. ఐడీ, ఆధార్ కార్డులు చూపించమని అడగ్గా ఫరూక్ అందుకు నిరాకరించాడు. దీంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించి రఘురామ పీఏ ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఫరూక్ బాషా ఏపీ ఇం-టె-లిజెన్స్ కానిస్టేబుల్ అని తేలింది. ఆ తర్వాత విధి నిర్వహణలో ఉన్న తనపై నలుగురు వ్యక్తులు దాడి చేశారంటూ.. ఎంపీ రఘురామ కృష్ణరాజుతోపాటు- మరో నలుగురిపై ఫరూక్ బాషా కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనతో పాటు- తన కుమారుడు, మరో ఇద్దరిపై నమోదైన కేసును క్వాష్ చేయాలని రఘురామ హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 12 జూలై 2022న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో ఎంపీగా ఉన్నానని, అప్పటి సీఎం వైఎస్ జగన్‌తో ఘర్షణలు ఉన్న కారణంగా వై కేటగిరీ భద్రత ఉ ఒడేదన.. అందుకే అనుమానాస్పదంగా తిరుగాడుతున్న వ్యక్తిని సందేహంతో ప్రశ్నిస్తే ఇదంతా జరిగిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అదీగాక, ఇటీవల ఫరూక్ సైతం ఏపీకి, హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల దూరం ఉన్న కారణంగా పిటిషన్ ఉపసంహరించుకోవాలని ముందుకొచ్చిన నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కేసును కొట్టివేసింది.



## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి: పిఆర్టియు టిఎస్



**చిట్యాల ఆగస్టు 25(సాక్ష్యం)** సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు కంచరకుట్ల సుధాకర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రంపల్లి, పెద్ద కాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ లో నిర్వహించే మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల పాటు విద్యార్థులకు ప్రజలకు సేవలు అందించే ఉపాధ్యాయ ఉద్యోగులకు పెన్షన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడం సరైనది కాదని అన్నారు ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి సెప్టెంబర్ 1నఇందిరాపార్క్ వద్ద మహాధర్నకు పిలుపునిచ్చారు ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలి అని అన్నారు. అనంతరం ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా జెడ్ పి హెచ్ ఎస్ చిట్యాల,పెద్దకాపర్తి,గుండ్రంపల్లి, ఏపూర్ లో పదోన్నతి పై విధుల్లో చేరిన ప్రధానోపాధ్యాయులు బి సుశీల,జి రమాదేవి,బి శ్రీధర్,బి మోహన్ రెడ్డి లను శాలువాతో సన్మానించి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య,అసోసియేట్ అధ్యక్షులు పనకంటి వెంకట్రావు, మహిళా కార్యదర్శి కందిమల్ల యశోదరారెడ్డి,బాదం బిక్షపతి, బచ్చు లుకేందర్ రెడ్డి,ఫల్ రెడ్డి యుగేందర్ రెడ్డి,రేబల్లె శరత్,మిద్దెల శ్రీధర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందజేయాలి: సిపిఎం





**చిట్యాల ఆగస్టు 25(సాక్ష్యం)** వ్యవసాయ రంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం, వెలిమినేడు లో సింగిల్ విండో ముందు సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా ను రైతులకు సరిపడా పంపిణీ చేయటం లో విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,మండల నాయకులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నర్సింహా, పంది నరేష్,కందగట్ల గణేష్, కోనేటి రాములు, శంభయ్య,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**చిట్యాల ఆగస్టు 25(సాక్ష్యం)** నల్లగొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా ఆయన పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సెంటర్లో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు కార్యకర్తలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటి నర్సిరెడ్డి, కూరెళ్ల లింగస్వామి,పొన్నం లక్ష్మయ్య,సుంకర యాదగిరి,పెద్ద బోయిన సత్తయ్య యాదవ్, పోలపల్లి సత్యనారాయణ, గంగాపురం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో అల్పాహారం, పండ్లు పంపిణీ





**కోదాడ ఆగస్టు 25( సాక్ష్యం)** వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో, వాసవి క్లబ్స్ డిపీవో ఇమ్మడి సతీష్ బాబు మాతృమూర్తి ఇమ్మడి లీలావతి 11 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం కోదాడ లోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రం లోని పిల్లలకు అల్పాహారం,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న ఇమ్మడి సతీష్ బాబు తన మాతృమూర్తి వర్ధంతిని అనాథ పిల్లల మధ్య చేసుకోవటం అభినందించ తగ్గ విషయమని అన్నారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి పబ్బా గీతాదేవీ, ఐపిసి చల్లా విజయ్ శేఖర్, ఆర్ సి బెలిదే భరత్ కుమార్, డిఐ చల్లా లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్, ఇమ్మడి సంధ్యారాణి, ఇమ్మడి ఆముక్తమాల్యద, స్థిత ప్రజ్ఞ, మౌర్య చంద్ర పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి.. ఆచూకీ కోసం సంప్రదించండి

**చౌటుప్పల్ ఆగస్టు 25 (సాక్ష్యం)** మతిస్థిమితం కోల్పోయిన ఓ వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన గతంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. చౌటుప్పల్ మండలం బొర్రొలగూడెం పరిధిలో 65వ నెంబరు జాతీయ రహదారిపై తిరుగుతున్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తి, జాతీయ రహదారి దాటుతుండగా, రాజమండ్రికి చెందిన ఆర్టీసీ బస్సు డీ కొట్టడంతో చిన్న చిన్న గాయలయ్యాయి. సమాచారం అందడంతో అక్కడకు చేరుకొని వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేయించడం జరిగింది. చికిత్స అనంతరం ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి, అనంతరం ఆ వ్యక్తిని చౌటుప్పల్ లోని అమ్మానాన్న ఆశ్రమంలో చేర్చడం జరిగింది. ఆ వ్యక్తి మానసిక పరిస్థితి బాగ లేకపోవడంతో, తన గురించి ఎటువంటి సమాచారం చెప్పడం లేదు. ఈ వ్యక్తి గురించి ఎటువంటి సమాచారం తెలిసినా 8712662744నెంబర్ కు సంప్రదించాలని కోరారు.



## మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్



**చిట్యాల ఆగస్టు 25(సాక్ష్యం)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా తరపున చిట్యాల మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్ ను చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పాటల పోటీకి ఎద్దుల రఘుపతి రెడ్డి విజేతలకు బహుమతులు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఏఓ యోగేంద్రనాథ్, ఎంఈఓ సైదా నాయక్, ప్రధానోపాధ్యాయులు పి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, రాధా, యశోదరా రెడ్డి,కైలాష్ లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్, విజయలక్ష్మి యుగేందర్, పిడిలు బ్రహ్మయ్య, శ్రీదేవి, రమణ, జానకి, గఫ్ఫార్, జోజీరాణి, శంభు లింగం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మీద ఆరోపణలు చేయడం తగదు: వెంకటేశ్వర్ రావు



**సాక్షం న్యూస్. డిండి:** కాంగ్రెస్పై అనవసరపు ఆరోపణలు చేయడం సరి అయినది కాదని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు. మండల పరిధిలోని సింగరాజు పల్లి ఎర్రగుంటపల్లి గ్రామాలలో జరిగిన వ్యక్తిగత తగాదాలను పార్టీలకు పులుముతో కాంగ్రెస్ పార్టీకి సంబంధాన్ని అంట కట్టడం సరైనది కాదని ఇలాంటి సంఘటనలో కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడం సరైనది కాదని భవిష్యత్తులో జరిగితే తగిన కాంగ్రెస్ పార్టీ తరపున స్పందిస్తాల్సి వస్తుందని ఆయన ఆయన అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలీం. సాయి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్ సర్కిల్ ఆగస్టు 25 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ ఎమ్మార్వో ఆఫీసులో అల్వాల్ 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో రాములు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ



**ఖానాపురం ఆగస్టు 25(సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం విద్యుత్ సబ్ స్టేషన్ టీఎస్ ఎన్ పీడీసీ ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా సబ్ స్టేషన్ ఆధునీకరణలో భాగంగా సిబ్బందితో కలిసి చేపట్టాల్సిన పనులు పరిశీలించారు. ఆటో జనరేటర్ మరియు ఆక్యురేటర్ ఆటో ఇండస్ట్రియల్ బిల్లింగ్ ఉండే విధంగా సబ్ స్టేషన్ లో పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డి ఈ తిరుపతి, ఏడి రాకేష్ రెడ్డి, ఖానాపురం ఏఈ ఆంగోత్ మంగమ్మ, ఏఈ వెంకటేష్ ,లైన్ ఇన్స్పెక్టర్ దేవేందర్, రజాక్, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మిరావులపల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**మాచారెడ్డి ఆగస్టు25 (సాక్ష్యం న్యూస్) :** మాచారెడ్డి మండల కేంద్రం లక్ష్మిరావులపల్లి గ్రామంలో 55 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించారు. రేషన్ కార్డులు అందుకోవడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా ఈ పంపిణీ చేపట్టబడింది.

## విద్యార్థులకు బ్యాగులు, స్టేషనరీ అందజేసిన హిండిస్ ఫార్మా కంపెనీ



**చిట్యాల ఆగస్టు 25(సాక్ష్యం)** చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హిండిస్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, యూనిఫాం, నోట్ బుక్స్, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం హిండిస్ హెచ్ఆర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంలో ఉత్సాహం పెంపొందించి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలపై భారాన్ని తగ్గించాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు వచ్చిన హిండిస్ ఫార్మా కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ తరహా సేవా కార్యక్రమాలు గ్రామీణ పాఠశాలలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యాయులు సిహెచ్ దయాకర్, అంగన్వాడి టీచర్ పరమేశ్వరి, వాలంటరీలు కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

- స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తాను చాటాలి - మాజీ ఎంపీ బూర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి
- చౌటుప్పల్‌లో బిజెపి మండల కార్యాలయం ప్రారంభం





**చౌటుప్పల్ ఆగస్టు 25 ( సాక్ష్యం) :** తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి లు దీమా వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి మండల పార్టీ కార్యాలయం ను సోమవారం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలోని ఇండియా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థుల విజయం కోసం పార్టీ శ్రేణులు అంతా కలిసి ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు రమణగోని శంకర్, దూడల బిక్షం, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య, భత్తుల జంగయ్య, చినుకుని మల్లేశం, ఊడుగు వెంకటేశం, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి, కాయితి రమేష్ గౌడ్, మునగాల తిరుపతిరెడ్డి, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్, నాటి మల్లేష్ గౌడ్, పర్నే శ్రీనివాస్ రెడ్డి, పి శ్రీనివాస్ చారి బర్మ నాగరాణి నూనె మాధవి దిండు భాస్కర్ గౌడ్ కట్ట కృష్ణ మునగాల తిరుపతిరెడ్డి, బోయ సంజీవ, రాధారపు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో వారాహి రెస్టారెంట్ ప్రారంభం





**ఖానాపురం ఆగస్టు 25 (సాక్ష్యం న్యూస్):** బీజేపీ ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ వరంగల్ జిల్లాలోని ఖానాపురం శివారులో ఏర్పాటు చేసిన నూతన వారాహి రెస్టారెంట్ ను బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సందర్శకులకు తాజా నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వారాహి రెస్టారెంట్ దిన దినాభివృద్ధి జరగాలని అకాంక్షించారు. రెస్టారెంట్ ను ఏర్పాటు చేసిన రాధారపు అశోక్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరపుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఝుల్లీ మధు, మండల మాజీ అధ్యక్షులు అబోత్ రాజు,సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,యాకసాయన్న, ప్రధాన కార్యదర్శి కళకోటి సహదేవ్, అచ్చ దయాకర్,తాళ్లపెల్లి రాము, మురహరి విజయ్, కిసరి సాంబరాజు, పల్లకొండ శ్రీను, జూలూరి మనీష్ ,బానోత్ రమేష్ ,మహ్మద్ ఖలీల్, గట్ల సాయి, బానోత్ నరేష్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపులతో ఆర్థిక స్వాలంబన సాధించాలి



**వరంగల్ ఆగస్టు25(సాక్ష్యం న్యూస్ ) :** పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లిస్తూ ఆర్థిక స్వాలంబన సాధించాలని ప్రొపెసర్ కట్టగాని రవీందర్ గౌడ్ అన్నారు. గౌడ పరపతి సంఘం 13 వ వార్షికోత్సవ సమావేశం హన్మకొండ లోని ఎర్రగట్టు గుట్ట ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లించడం వల్ల అవసరం ఉన్న సభ్యులకు సహాయం చేసిన వారమౌతామన్నారు. అనంతరం 13 వ వసంతంలో అడుగు పెడుతున్న తరుణంలో నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా కొయ్యేడి గుంశావలి, ప్రధాన కార్యదర్శి గడీల వెంకన్న గౌడ్, కోశాధికారిగా చామకూరి రాములు గౌడ్, ఉప కోశాధికారిగా తాళ్లపెల్లి రాకేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం బలోపేతం కోసం పని చేస్తామని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, మార్క రవి గౌడ్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హల్ది వాగు వంతెన నిర్మాణ పనులు వేగం పెంచాలి

– ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పరిశీలించిన కలెక్టర్
పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల పరార్



**మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్) 25 ఆగస్టు** తూప్రాన్‌లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రత్నాపూర్ గ్రామంలో హల్ది వాగు వంతెన నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పై పలు సూచనలు చేసిన కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం జిల్లా కలెక్టర్ తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించారు ముందుగా రత్నాపూర్ గ్రామంలో హల్ది వాగు వంతెన నిర్మాణ పనులు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జాప్యానికి కల కారణాలు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుంటూ సత్వరమే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని అన్నారు గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత తో పాటు కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ, వేడివేడి ఆహార పదార్థాల్ని తీసుకోవాలని సూచించారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు దరిచేరకుండా దోమల లార్వాలను నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

– మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట ఆగష్టు25(సాక్ష్యం న్యూస్ ) :** రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని యూరియా కొరత పై రైతులు నిర్వహించిన ధర్నాకు బిఆర్ఎస్ మండల పార్టీ మద్దతుగా పాల్గొంది. ఈసందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైమాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రెండు పార్టీలు కూడా యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తున్నాయన్నారు. రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. నానో యూరియా పైన రైతులకు సరైన అవగాహన కల్పించకుండానే షరతులు పెట్టి యూరియా బస్తాలు కొనాలంటే నానో ఏరియా కొనాలని రైతులను వేధిస్తున్నారన్నారు. బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. నర్సంపేట నియోజకవర్గం లో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కాంట్రాక్టు పనులలో, సంక్షేమ పథకాల పేరుతో కమిషన్లు వసూలు చేయడమే తప్ప ఈ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అభివృద్ధినీ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 సంవత్సరాలు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాలేదు.రాష్ట్రంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి, ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి కేసీఆర్ ప్రభుత్వం రైతును అదుకుందన్నారు. రాష్ట్రాన్ని నడిపే కాంగ్రెస్ పార్టీ వాళ్లేమో కేంద్ర ప్రభుత్వం బిజెపి పైన నెట్టుతున్నారు కేంద్రం నడిపే బిజెపి పార్టీ ఏమో కాంగ్రెస్ పార్టీ మీద నేడుతున్నాడు ఎవరు ఏది నెట్టినా ఒకరు చిన్న దొంగ ఇంకొకరు పెద్ద దొంగ అని విమర్శించారు.రాష్ట్రానికి రావాల్సినటువంటి యూరియా కెసిఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల ప్రభుత్వంలో మే 30 వరకు వానకాలం సీజన్ కు 40 శాతం మించి సొసైటి గోదాం లలో నిల్వలు ఉంచడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యేలకు 12 శాతం కమిషన్ల పైనున్న చిత్తశుద్ధిగాని జాగ్రత్తలు గానీ రైతుల పట్ల తీసుకోకపోవడమే ఈ దుస్థితికి కారణమన్నారు. రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య సీనియర్ నాయకులు, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్ ,హరికిషన్, రవీందర్ రెడ్డి, గుంటుక సోమయ్య , సారంగపాణి, కొనిజెటి బిక్షపతి,కారింగుల సురేష్, వీరభద్రం ఇదునూరి యాకయ్య, పోదేశెట్టి సత్యం మరియు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో ఉంచొద్దు

– హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉండకుండా, వాటిని త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను, సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులను అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు చెప్పిన అభిప్రాయాలను కలెక్టర్ వింటూ వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 177 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై వి గణేష్, డిఆర్డిఓ మేన శీను, హనుమకొండ పరకాల ఆర్డివోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- వివిధ సమస్యలపై ప్రజల నుండి 96 దరఖాస్తులు స్వీకరణ
- కారుణ్య నియామకాల ప్రక్రియ వేగం పుంజుకోవాలి
- అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు కల్పన వేగం పెంచాలి
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ )25 ఆగస్ట్** అన్ని సంక్షేమ వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్, అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందాలి. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, అనంతరం అధికారులతో సమీక్షలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, కారుణ్య నియామకాల ప్రక్రియ వేగం పుంజుకోవాలని, అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పన పురోగతి సాధించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో లిఅదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (96) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. కారుణ్య నియామకాల విషయంలో అవసరమైన చెక్లిస్ట్ తయారు చేసుకుని రూల్స్ పాటిస్తూ కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు అన్ని సంక్షేమ పాఠశాలలు వసతిగృహాలు రెసిడెన్షియల్ అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు రుచి శుచితో కలిగిన పరిశుభ్రమైన ఆహారం అందించాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రక్రియ పురోగతి సాధించాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 41 నూతన అంగన్వాడి భవన సముదాయాల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన ప్రారంభించేలా చూడాలన్నారు. మిషన్ వాత్సల్య కింద నిర్మాణం చేపట్టిన బాలల సదనం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉన్న నిధులను సద్వినియోగపరుస్తూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధి సంక్షేమలో అధికారులు భాగస్వాములై పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజించాలి

– ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి
– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 25 ఆగస్ట్** కలెక్టర్ తూప్రాన్ పర్యటనలో అల్లాపూర్ గ్రామంలో గణపతి మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని వివిధ రంగులతో, విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజకు ఉపయోగించరాదని .రంగు రంగుల విగ్రహాలు అత్యంత ప్రమాదకరం. నిమజ్జనంలో జలజీవరాశులకు హాని చేస్తాయన్నారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మట్టి ప్రతిమలను పూజించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదాం... ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి బాలకృష్ణ వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

## శివ్వంపేట మండలంలోని సమస్యలపై ఉప తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివ్వంపేట మండలంలోని పలు సమస్యలపై మండల ఉప తహశీల్దార్ గారికి భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూశివ్వంపేట పట్టణంలోని చెరువు కట్ట మీదుగా పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, తాళ్లపల్లి తండా, కొత్తపేట్ గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడ బీటీ రోడ్డును వేసి ఆ సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు, మెదక్ జిల్లాలోని ఎక్కడ లేని విధంగా శివ్వంపేట మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడడం వల్ల మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన రహదారులు, ఇళ్ళు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని మరియు ఈ అతి భారీ వర్షాలకు మండలంలోని రైతుల పంటలు మునిగి చాలా నష్టపోవడం జరిగిందని వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేయాలని ఆయన అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకే మంజూరు చేయాలని చెప్పారు, రెవెన్యూ సదస్సుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మండల ఉపతహశీల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్ వినతి పత్రాన్ని అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు , జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ గోప్యా నాయక్ , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ , సీనియర్ నాయకులు నర్సారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , యువమోర్చా అధ్యక్షులు భాస్కర్, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, విఠల్ నాయక్, నర్సింలు, సుధాకర్, షాదుల్ల, మహేష్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి, రాజు, బాల మల్లేష్, సికిందర్, భాస్కర్, రాంసింగ్ నాయక్, భిక్షపతి, రత్నాకర్, శివ శంకర్, అశోక్, రాజు, రవి కళ్యాణ్, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎన్ రారండోయ్ వేడుక చూద్దాం

### కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు

ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై – ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీస్ ఎండి జలగం రాకేష్



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఆరోవ వార్షికోత్సవ వేడుకను ఘనంగా విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై మరియు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఎండి జలగం రాకేష్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీపాదం చెప్పిన మోటివేషన్ అందరు పాటించాలని, పాటించడం ద్వారా ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫోక్ సింగర్ మంగ్లీ పాటలతో ప్రతి ఒక్కరు సంతోషంతో డ్యాన్స్ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ కుటుంబ సభ్యులు మరియు వారి బంధుమిత్రులు తదితరులు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఆరోవవార్షికోత్సవ వేడుకలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా తేజావత్ రెడ్యా నాయక్

**ఖానాపురం ఆగష్టు25 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలోని వేప చెట్టు తండా బీఆర్ ఎస్ గ్రామ పార్టీ నూతన కమిటి ఎన్నిక నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వేప చెట్టు తండా తాజా మాజీ సర్పంచ్ భూక్య పద్మ వెంకన్న ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా తేజావత్ రెడ్యా నాయక్ ను, గౌరవ అధ్యక్షులు గా ధరావత్ బిచ్చ నాయక్ బానోత్ బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ శంకర్ ప్రధాన కార్యదర్శిగా మూడు రమేష్ ఉపాధ్యక్షులుగా ధరావత్ హేమ భూక్య లక్ష్మణ్ సహాయ కార్యదర్శిగా భూక్య శంకర్ గుగులోత్ సంతోష్ అధికార ప్రతినిధులుగా బాధావత్ కిషన్ భూక్య రమేష్ ఎస్టీ సేల్ అధ్యక్షుడిగా మూడు నాజి, రైతు కమిటీ అధ్యక్షుడిగా జగన్, ప్రధాన కార్యదర్శిగా మూడు లక్ష్మణ్, బానోత్ హేమ, జాటోత్ ఈరు, బానోతు ఈరు, భూక్య వెంకన్న బెజవాడ, తేజావత్ బద్రు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### చికిత్స పొందుతున్న అంగన్వాడి

## విద్యార్థులను పరామర్శించిన బీజేపీ నాయకులు



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బిందెలో చనిపోయిన ఎలుక ఉన్న నీళ్లు తాగడంతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులు చికిత్స పొందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల తో కలిసి దవాఖానను సందర్శించి విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో, హాస్పటల్ సూపరింటెంట్ తో మరియు డాక్టర్స్ తో మాట్లాడి విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం హాస్పటల్లో ఉన్నటువంటి సమస్యలను కూడా సూపరింటెంట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి, బాలరాజ్, బీజేపీ నాయకులు నర్సారెడ్డి, సుధాకర్, విట్టల్ నాయక్, రాంసింగ్ నాయక్, రత్నాకర్, నర్సాపూర్ నాయకులు చంద్రయ్య, రామ్ రెడ్డి, రాజు, భిక్షపతి, కృష్ణ, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఎన్నో విషయాల్లో కోహ్లి కంటే ముందున్న పుజారా

చతేశ్వర్ పుజారా ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న భారతీయ బ్యాటర్. పూజారా 16 మార్చి 2017న రాంచీలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో 525 బంతులు ఎదుర్కొన్నాడు. అందులో భాగంగా ఏకంగా 672 నిమిషాల పాటు బ్యాటింగ్ ఉన్నాడు. ఈ జాబితాలో అతని తరువాత రాహుల్ ద్రావిడ్ (495 బంతులు) ఉన్నాడు.చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అత్యధిక డబుల్ సెంచరీలు సాధించిన భారత బ్యాటర్. అతను తన కెరీర్లో మొత్తం 18 డబుల్ సెంచరీలు చేశాడు. ఓవరాల్ జాబితాలో పుజారా నాల్గవ స్థానంలో ఉన్నాడు. మొదటి స్థానంలో డాన్ బ్రాడ్‌మన్ ఉండగా.. ఆయన పేరిట 37 డబుల్ సెంచరీలు ఉన్నాయి.టెస్ట్ మ్యాచ్ విజయాలలో అత్యధికంగా 50ం స్కోర్లు చేసిన 3వ భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా. ఈ విషయంలో విరాట్ కోహ్లి కంటే పుజారానే ముందున్నాడు. అతను మొత్తం 36 సార్లు భారత విజయాలలో 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. విరాట్ భారత్ నెగ్గిన టెస్టుల్లో 30 సార్లు 50 ప్లస్ స్కోర్ చేశాడు. ఈ జాబితాలో తొలి స్థానంలో సచిన్ టెండూల్కర్ (44), రాహుల్ ద్రవిడ్ (38) రెండవ స్థానంలో ఉన్నాడు.చతేశ్వర్ పుజారా గత 40 సంవత్సరాలలో ఒక టెస్ట్ మ్యాచులో మొత్తం 5 రోజులు బ్యాటింగ్ చేసిన ఏకైక భారత క్రికెటర్. 2017లో అతను శ్రీలంక జట్టుతో మ్యాచ్ లో అన్ని రోజులు బ్యాటింగ్ చేశాడు. క్రికెట్ చరిత్రలో అలా చేసిన రెండవ భారతీయుడు. ఇప్పటివరకు కేవలం 13 మంది బ్యాటర్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలలో అత్యధిక టెస్ట్ విజయాలు సాధించిన భారత క్రికెట్ జట్టులో సభ్యుడు చతేశ్వర్ పుజారా. అతను 11 సార్లు సెన దేశాలలో విజయం సాధించిన జట్టులో భాగస్వామిగా ఉన్నాడు. ఈ జాబితాలో పుజారా తర్వాత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా, అజింక్యా రహానే, రిషబ్ పంత్, కెఎల్ రాహుల్ ఉన్నారు. వీరందరూ 10-10 సార్లు సెన దేశాలలో గెలిచిన భారత జట్టులో సభ్యులుగా ఉన్నారు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24, 2025 న క్రికెట్ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించారు. కెరీర్లో మొత్తం 103 టెస్ట్ మ్యాచ్‌లాడిన పుజారా 43.60 సగటుతో 7195 పరుగులు సాధించాడు. చేశాడు. 5 వన్డేలు ఆడిన పుజారా 51 పరుగులు చేశాడు.

## ఆ నలుగురి బౌలింగ్ చాలా కఠినంగా అనిపించేది

**నా కెరీర్‌లో నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్లు**

**ప్రతీ కెప్టెన్‌కు వారి సొంత బలాలు ఉన్నాయి**

**అందరి సారథ్యాన్ని నేను ఆస్వాదించాను**

**టీమిండియా టెస్ట్ స్పెషలిస్ట్, నయా వాల్ చతేశ్వర్ పుజారా**

టీమిండియా టెస్ట్ స్పెషలిస్ట్, నయా వాల్ చతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆదివారం ప్రకటించాడు. 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పుజారా 103 టెస్ట్‌లు ఆడి 43 సగటుతో 7,195 పరుగులు చేశాడు. ఇందులో మూడు డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 278 మ్యాచ్‌లు ఆడిన పుజారా 51 సగటుతో 21,301 పరుగుల చేశాడు. ఇందులో 68 సెంచరీలతో పాటు 81 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో ఆర్‌సీబీ, పంజాబ్, సీఎస్‌కేకు ప్రాతినిథ్యం వహించాడు. ఆర్‌సీబీ, పంజాబ్ తరఫున 22 ఇన్నింగ్స్‌ల్లో 390 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా నెంబర్ 3 బ్యాటర్‌గా అనేక రికార్డ్స్ సృష్టించాడు. 2023లో భారత జట్టుకు దూరమైన పుజారా.. మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేదు. ఈ సమయంలో భారత నెంబర్ 3 ఆటగాడిగా అనేక మంది ఆడినా.. ఎవరూ నిలకడగా రాణించలేకపోయారు. ఇదే పుజారా విలువ ఏంటో తెలియజేస్తోంది. టీమిండియా నయా వాల్‌గా జిడ్డు బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్ల సహనాన్ని పరీక్షించిన పుజారా.. తాను బాగా ఇబ్బంది పడిన బౌలర్ల పేర్లను తాజాగా వెల్లడించాడు. సౌతాఫ్రికా దిగ్గజ పేసర్లు డేల్ స్టెయిన్, మోర్నీ మోర్కెల్‌తో పాటు ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్, ఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్ తనకు చాలా కఠినంగా అనిపించేదని పుజారా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. 'నా కెరీర్‌లో నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్లు .. డేల్ స్టెయిన్, మోర్నీ మెర్కెల్, జేమ్స్ అండర్సన్, ప్యాట్ కమిన్స్.'అని పుజారా చెప్పుకొచ్చాడు. తనకు నచ్చిన అత్యుత్తమ కెప్టెన్ ఎవరు? అని ప్రశ్నించగా సమాధానం చెప్పేందుకు నిరాకరించాడు. 'అత్యుత్తమ కెప్టెన్ ఎవరా? అని ఒకరి పేరు చెప్పడం కష్టం. ధోనీ భాయ్ సారథ్యంలో నేను నా కెరీర్ ప్రారంభించాను.

విరాట్ కోహ్లి, రోహిత్ సారథ్యంలోనూ ఆడాను. ఐపీఎల్‌లో సౌరవ్ గంగూలీ సారథ్యంలో ఆడే అవకాశం కూడా దక్కింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2020-21లో అజింక్య రహానే సారథ్యంలో కూడా ఆడాను. ప్రతీ కెప్టెన్‌కు వారి సొంత బలాలు ఉన్నాయి. అందరి సారథ్యాన్ని నేను ఆస్వాదించాను.'అని పుజారా చెప్పుకొచ్చాడు.

## హెడ్ కోచ్‌గా 'దాదా'కు అవకాశం

**భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ20 జట్టు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. 2026 సీజన్‌కు ముందు ఆయనను హెడ్ కోచ్‌గా నియమించింది యాజమాన్యం. ఇన్నాళ్లు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ జొనాథన్ ట్రాట్ ఉన్నారు. అయితే ఆయన శనివారం హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో బీసీసీఐ మాజీ చీఫ్ గంగూలీని ఆ జట్టు హెడ్ కోచ్‌గా నియమిస్తూ సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ నిర్ణయం తీసుకుంది.**

"ప్రిటోరియా క్యాపిటల్స్ శిబిరానికి రాజకీర్తిని తీసుకురావడానికి ప్రిన్స్ సిద్ధంగా ఉన్నారు. సౌరవ్ గంగూలీని మా కొత్త ప్రధాన కోచ్‌గా ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము" అని సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టింది. ఓ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించడం గంగూలీకి ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2018 నుంచి 2019 మధ్య గంగూలీ ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. బీసీసీఐ అధ్యక్షుడైన తరువాత, ఆ డైరెక్టర్ పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అయిన జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ యాజమాన్యంలోనే ప్రిటోరియా క్యాపిటల్స్ కూడా ఉంది. గతేడాది గంగూలీ జేఎస్‌డబ్ల్యూ క్రికెడ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఎస్ఏ20-2025 సీజన్‌కు ముందు ట్రాట్‌ను ప్రిటోరియా క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా నియమించారు. అయితే ఆ సీజన్‌లో ఆడిన 10 గ్రూప్ మ్యాచుల్లో 8 మ్యాచులు ఓడిపోయి, నాకౌట్‌ను చేరుకోలేకపోయింది. ఆరు జట్ల టీ20 లీగ్ పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఆయన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 'జొనాథన్ ట్రాట్ మీ నాయకత్వం, జట్టు పట్ల అచంచలమైన మీ అంకితభావానికి ఎప్పటికీ కృతజ్ఞులం. మీ తదుపరి సాహసానికి బెస్ట్ విషెస్ చెబుతున్నాం' అని ప్రిటోరియా క్యాపిటల్స్ తన సోషల్ మీడియాలో రాసింది. దీంతో ఆయన స్థానంలో బంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీని తీసుకున్నారు. మరి ఆ జట్టును సౌరవ్ విజయపథంలోకి తీసుకురాగలరా అనేది చూడాలి. టీమ్ఇండియా ఆటగాడిగా, కెప్టెన్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో చెరగని ముద్ర సౌరభ్ గంగూలీ సొంతం. తన 16 ఏళ్ల కెరీర్‌లో వేసిన గంగూలీ జట్టుకు ఎన్నో విజయాలు అందించారు. కష్ట కాలంలో ఉన్న సమయంలో కెప్టెన్సీ చేపట్టి జట్టు గతినే మార్చేశారు. కెప్టెన్‌గా జట్టును అద్భుతంగా నడిపించడంతోపాటు అనేక విజయాలు అందించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా భారత జట్టుకు సేవలందించారు. ఇప్పుడు మొదటిసారిగా ఓ జట్టుకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌లో ఎన్నోసార్లు హాఫ్ సెంచరీలు (80లు, 70లు) చేశాక, వాటిని సెంచరీలుగా మార్చలేకపోయిన అనుభవాన్ని పంచుకున్నారు. కొన్ని సందర్భాల్లో 80-90ల్లో విఫలమైన ఇన్నింగ్స్ ఉన్నాయని, వాటిని సరైన సెంచరీలుగా మలిస్తే 50 సెంచరీల మైలురాయిని దాటేవాడినని అన్నారు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 38 అద్భుతమైన సెంచరీలు సాధించినప్పటికీ, ఏదో తెలియని లోటు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికీ తనకు తన పాత ఇన్నింగ్స్ చూడడమంటే చాలా ఇష్టమని చెప్పారు.



## జకోవిచ్, సబలెంకా శుభారంభం

ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వజ్దాతో తలపడనున్నాడు.మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు.

ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం



చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ దేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.



## ఆర్‌సీబీ కోచ్‌గా ఏబీ డివిలియర్స్..?


సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ కోచ్‌గా కెరీర్ ప్రారంభించనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆటగాడిగా సుదీర్ఘ కాలం ఆ జట్టుకు సేవలందించిన డివిలియర్స్ ఎన్నో చిరస్మరణీయమైన విజయాలు అందించాడు. మిస్టర్ 360 ప్లేయర్‌గా సంచలన ప్రదర్శనలు చేశాడు. 2011లో ఆర్‌సీబీలో చేరిన డివిలియర్స్.. ఆ జట్టు తరఫునే రిటైర్మెంట్ ప్రకటించాడు. తన ఆటతో భారత అభిమానుల మనసులను గెలుచుకున్నాడు.ఐపీఎల్ 2025 సీజన్ విజయానంతరం ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లో కూడా డివిలియర్స్ పాల్గొన్నాడు. యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్, కోహ్లితో కలిసి సంబరాలు చేసుకున్నాడు. ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌పై సాధించిన విజయంతో ఆర్‌సీబీ 17 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. ఈ క్షణాన డివిలియర్స్ కూడా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ప్రతీ సీజన్ ముందు ఆర్‌సీబీలోకి ఏబీ డివిలియర్స్ రీఎంట్రీ అనే వార్తలు వస్తుంటాయి. టీమ్ మెంటార్‌గా బాధ్యతలు చేపడుతాడని, బ్యాటింగ్ కోచ్‌గా వస్తాడని ప్రచారం జరుగుతుంటుంది.తాజాగా ఈ విషయంపై ఏబీ డివిలియర్స్ క్లారిటీ ఇచ్చాడు. సోషల్ మీడియా వేదికగా జరిపిన ఇంటరాక్షన్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఫ్యూచర్‌లో నేను మళ్లీ ఐపీఎల్‌లో భాగమయ్యే అవకాశం ఉంది. సీజన్ ఆసాంతం ప్రొఫెషనల్‌గా విధులు నిర్వర్తించేందుకు సిద్దంగా లేను. ఆ రోజులు ముగిసిపోయాయి. ఏదేమైనా నా మనసు ఎల్లప్పుడూ ఆర్‌సీబీతోనే ఉంటుంది. ఒకవేళ ఆర్‌సీబీ ఫ్రాంచైజీ నాకు కోచ్ లేదా మెంటార్‌గా బాధ్యతలు అప్పగించాలని భావిస్తే మాత్రం స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. భవిష్యత్తులో ఐపీఎల్‌లో పునరాగమనం చేస్తే కచ్చితంగా ఆర్‌సీబీతోనే ఉంటాను.'అని కోచ్‌గా పనిచేందుకు తనకు ఉన్న ఆసక్తిని డివిలియర్స్ వెల్లడించాడు. ఐపీఎల్‌లో 184 మ్యాచ్‌లు ఆడిన ఏబీ డివిలియర్స్ 5162 పరుగులు చేశాడు. ఇందులో 40 హాఫ్ సెంచరీలు, మూడు శతకాలున్నాయి. 2021లో కేకేఆర్‌తో డివిలియర్స్ చివరగా తన ఐపీఎల్ మ్యాచ్ ఆడాడు. సౌతాఫ్రికా తరఫున 114 టెస్ట్‌లు, 228 వన్డేలు, 78 అంతర్జాతీయ టీ20లు ఆడిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. ఆయా ఫార్మాట్లలో 8765, 9577, 1672 పరుగులు సాధించాడు.



## టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025

### కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్

భారత క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వైట్ బాల్ మ్యాచ్‌లలో అతని రికార్డు బాగుంది. టెస్ట్ సిరీస్‌లో అయితే మిశ్రమ ఫలితాలు వస్తున్నాయన్న కారణంగా కొన్ని రోజుల కిందట ట్రోలింగ్ బాధితుడిగా మారాడు. టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ ఆసియా దేశాలు పాల్గొనే టోర్నీలో విజేతగా నిలిచి సత్తా చాటాలని భారత జట్టు భావిస్తోంది. ఈ సారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుండటం మనకు కలిసి రానుంది. హెడ్ కోచ్ గంభీర్‌కు కేవలం 15 నెలల్లో టీమ్ ఇండియాకు రెండో ట్రోఫీని గెలిపించే అవకాశం వచ్చింది. ఇంతకు ముందు, గంభీర్ హెడ్ కోచ్‌గా భారత్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. అంతకు ముందు ద్రావిడ్ కోచ్‌గా 2024 టీ20 ప్రపంచ కప్ భారత్ నెగ్గింది. టీ20లలో కోచ్ గంభీర్ కోచింగ్



రికార్డు ఎలా ఉందో చూడండి. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జట్టు మొత్తం 13 టీ20 మ్యాచ్‌లు ఆడగా.. వాటిలో 11 సార్లు విజయం సాధించింది. కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్ అనిపించుకున్నాడు. తమ్ గంభీర్ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. మొదటిసారిగా శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో భారత కోచ్ పదవిని చేపట్టాడు, అంతకుముందు జింబాబ్వే పర్యటనలో లక్ష్మణ్ తాత్కాలిక కోచ్‌గా ఉన్నాడు. గంభీర్ కోచ్‌గా 13 మ్యాచ్‌లలో టీమిండియా కేవలం దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో మాత్రమే ఓటమిపాలైంది. గంభీర్ కోచ్ అయ్యాక సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తి టీ20లలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. తాజాగా గంభీర్ కోచ్‌గా భారత్ తొలిసారిగా ఆసియా కప్‌లో బరిలోకి దిగడానికి సన్నద్ధమవుతోంది. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్ టోర్నమెంట్‌లలో భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ 13 మ్యాచ్‌లలో 44.07 సగటుతో 573 పరుగులు చేయగా.. ఇందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌లో గంభీర్ ఎప్పుడూ ఆడలేదు. గంభీర్ చివరగా 2012లో ఆసియా కప్‌లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. ఏడాది తరువాత శుభ్‌మన్ గిల్ జట్టులోకి వచ్చాడు. కానీ రెగ్యూలర్ గా టీ20లు ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన శ్రేయస్ అయ్యర్‌ను సెలక్ట్ చేయకపోవడంపై ఇప్పటికీ విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం, ఆసియాప్ కప్ లోనూ మొండిచేయి చూపించడంతో పలువురు మాజీ క్రికెటర్లు అయ్యర్‌కు మద్దతు తెలిపారు.

# డిఫరెంట్ కంటెంట్‌తో తెరకెక్కించిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం అందరినీ ఆకట్టుకుంటుంది

## నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ మూవీలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ఠ ఎన్ సింహా, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ సినిమా ఆగస్ట్ 29న ఆడియెన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈ మేరకు నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..

**'త్రిబాణధారి బార్బరిక్' ప్రయాణం ఎలా మొదలైంది?**

నేను నా వ్యాపారాలతో బిజీగా ఉండేవాడిని. ఓ సారి ఈ కథను విన్నాను. మోహన్ గారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ముందుగా చిన్న బడ్జెట్‌తో మూవీని తీయాలని అనుకున్నాం. ఆ తరువాత మారుతి గారిని కలిశాను. తీస్తే సినిమా బాగా తీయండి.. లేదంటే లేదు అని ఆయన అన్నారు. దీంతో భారీ ఎత్తున ఈ మూవీని తీయాలని ఫిక్స్ అయ్యాను.

**'త్రిబాణధారి బార్బరిక్' కథ ఎలా ఉంటుంది?**

ఇది కొత్త రకమైన కథ. చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. మలయాళంలో తీసినట్టుగా చాలా సహజంగా తీశాం. తెలుగు ఆడియెన్స్‌కు కావాల్సిన కమర్షియల్ అంశాల్ని కూడా జోడించాం. ముందుగా ఈ కథను చిన్న స్థాయిలో తీయాలని అనుకున్నా కూడా కథ డిమాండ్ మేరకు భారీగా నిర్మించాం.



**'త్రిబాణధారి బార్బరిక్' ప్రీమియర్లకు ఎలాంటి స్పందన వచ్చింది?**

ఈ కథను మైథలాజికల్ జానర్‌ను యాడ్ చేసి చెప్పడమే కొత్తగా ఉంటుంది. వరంగల్, విజయవాడలో ప్రీమియర్లు వేశాం. అక్కడ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమాను చూసిన వారిలో చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్నారు. మూవీ అద్భుతంగా ఉందని అందరూ పొగిడారు. మాకు అదే చాలా సంతృప్తినిచ్చింది.

**టెక్నికల్ పరంగా 'త్రిబాణధారి బార్బరిక్' ఎలా ఉంటుంది?**

ఆడియెన్స్ ప్రస్తుతం కొత్త కంటెంట్, డిఫరెంట్ కాన్సెప్ట్‌లనే ఆదరిస్తున్నారు. నేను ఈ ఇండస్ట్రీకి కొత్త. మాకు మారుతి గారు అండగా నిలిచారు. కథతో పాటు టెక్నికల్ పరంగానూ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో ఇన్ ఫ్యూజన్ బ్యాండ్‌ను తీసుకొచ్చాం. వారు ఇచ్చిన పాటలు, ఆర్ఆర్ అద్భుతంగా వచ్చింది. కెమెరామెన్ కుశేందర్ రమేష్ రెడ్డి గారి విజువల్స్ వర్క్ అందరినీ ఆకట్టుకుంటుంది.

**మీ ప్రొడక్షన్‌లో కంటిన్యూగా చిత్రాలు వస్తున్నాయి. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడానికి కారణం ఏంటి?**

మా ప్రొడక్షన్‌లో కంటిన్యూగా చిత్రాలు చేయాలనే ఉద్దేశంతోనే ఇండస్ట్రీకి వచ్చాను. 'త్రిబాణధారి బార్బరిక్' పాటుగా 'బ్యూటీ' మూవీని ప్రారంభించాం. కంటెంట్‌ను నమ్మాను కాబట్టే ఈ రెండు చిత్రాలను ఎంతో నమ్మకంతో నిర్మించాను. ఈ రెండు సినిమాల్లో ఏ ఒక్క చోట కూడా బోర్ కొట్టదు. అది నా ఛాలెంజ్.

**'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలో ఆర్టిస్టుల గురించి చెప్పండి?**

సత్య రాజ్ గారు మొదటి సిట్టింగ్‌లోనే మా కథను ఓకే చేశారు. ఇంత వరకు ఆయన పోషించనటువంటి పాత్రను ఆయన చేశారు. ఇందులోని ప్రతీ పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఉదయభాను గారికి మంచి రోల్ వచ్చింది. ఈ మూవీ తరువాత ఆమెకు ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో మరింత అద్భుతమైన పాత్రలు వస్తాయి. సత్యం రాజేష్, వశిష్ట, సాంచీ రాయ్ ఇలా అందరి పాత్రలు ఆకట్టుకుంటాయి.

**'త్రిబాణధారి బార్బరిక్' మూవీని చూసిన తరువాత మారుతి గారి స్పందన ఏంటి?**

మా మూవీని చూసిన తరువాత మారుతి గారు చాలా సంతృప్తి చెందారు. చిత్ర విజయం పట్ల ఆయన ఎంతో నమ్మకంగా ఉన్నారు. మారుమూల ప్రాంతాలకు సినిమా రీచ్ అవ్వాలనే ఉద్దేశంతో వరంగల్, విజయవాడ వంటి ప్రాంతాల్లో ప్రీమియర్లు వేశాం. ప్రస్తుతానికి ఈ మూవీని తెలుగులోనే రిలీజ్ చేస్తున్నాం. మిగిలిన భాషల్లో త్వరలోనే డబ్ చేస్తాం.

**'త్రిబాణధారి బార్బరిక్' మూవీని ఎందుకు వాయిదా వేశారు?**

మైత్రి వాళ్లు నైజాంలో మా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. వార్ 2, కూలీ ఆడుతున్నాయి కదా? భారీ సంఖ్యలో థియేటర్లు మనకు కావాలి కాబట్టి ఇప్పుడు వద్దులే అని ఆగస్ట్ 22 కాకుండ ఆగస్ట్ 29కి రిలీజ్ చేద్దామని వాళ్లు సలహాలు ఇచ్చారు. ఇక ఇప్పుడు మాకు కావాల్సినన్ని థియేటర్లు లభించాయి. దీంతో భారీ ఎత్తున మా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం.

**మీ ప్రొడక్షన్ నుంచి ఇకపై డిఫరెంట్ కంటెంట్ చిత్రాలే వస్తాయా?**

'బార్బరిక్' చిత్రం థ్రిల్లింగ్ ఇస్తుంది. బ్యూటీ మూవీ పూర్తిగా ఫ్యామిలీ, కమర్షియల్ చిత్రం. నెక్ట్స్ హారర్ కామెడీ కథ నచ్చడంతో ఓకే చేశాను. మరో రెండు ప్రాజెక్టులు కూడా లైన్లో ఉన్నాయి. అవి ఇంకా చాలా డిఫరెంట్‌గా ఉంటాయి.

**'త్రిబాణధారి బార్బరిక్' విషయంలో మీకు ఎక్కువగా సంతృప్తినిచ్చిన అంశం ఏంటి?**

ఫ్యామిలీ అందరూ కలిసి మా సినిమాను చూడాలని అనుకుంటున్నాం. అందుకే మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్లు ఇలా అన్నింట్లోనూ గరిష్టంగా రూ. 150 టికెట్ రేట్‌ను పెట్టాలని నిర్ణయించుకున్నాం. మంచి సందేశంతో పాటుగా కమర్షియల్ అంశాల్ని జోడించి ఈ మూవీని తీశాం. త్రిబాణాస్త్రంలోని అసలు అర్థాన్ని చెప్పేలా, మంచి మెసేజ్ ఇచ్చేలా మా సినిమాను తెరకెక్కించాం. ఇప్పటి వరకు చాలా మందికి షో వేసి చూపించాం. వరంగల్‌లో వేసిన స్పెషల్ ప్రీమియర్ షోలో ఓ జంట ఫ్రీగా ఈ మూవీని చూశారు. కానీ ఇది ఫ్రీగా చూడాల్సిన మూవీ కాదు అని వాళ్లు తిరిగి డబ్బులు ఇచ్చారు. అది చూసిన తరువాత నాకు ఎంతో సంతృప్తిగా అనిపించింది

# టాక్సిక్' కోసం ఇండియన్ స్టంట్ టీంతో 45 రోజుల పాటు యాక్షన్ సీక్వెన్స్ తీయబోతున్న హాలీవుడ్ టాప్ యాక్షన్ కొరియోగ్రాఫర్ జె.జె. పెర్రీ

రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సిక్' మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అందుకే 'టాక్సిక్' టీం ఈ చిత్రంలోని యాక్షన్ సీక్వెన్స్ కోసం 'జాన్ విక్', 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్', 'డే షిఫ్ట్' వంటి హాలీవుడ్ చిత్రాలకు వర్క్ చేసిన టాప్ హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌ను జె.జె. పెర్రీని రంగంలోకి దించారు. హాలీవుడ్ టీంతో ఇప్పటి వరకు 'టాక్సిక్'లో అబ్బుర పరిచే యాక్షన్ సీక్వెన్స్‌లను జె.జె. పెర్రీ చిత్రీకరించారు.

ఇప్పుడు జె.జె. పెర్రీ ఇండియన్ స్టంట్ టీంని తీసుకుని ముంబైలో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ షెడ్యూల్‌ని ప్లాన్ చేశారు. 45 రోజుల పాటు సాగే ఈ సుదీర్ఘమైన షెడ్యూల్‌లో కేవలం ఇండియన్ స్టంట్ టీం మాత్రమే పని చేయనుంది. ఇండియన్ స్టంట్ టీం టాలెంట్ చూసి అబ్బురపడిన జె.జె. పెర్రీ తన టీంను పక్కన పెట్టారట. ఇంత వరకు హాలీవుడ్ టీంతోనే జె.జె. పెర్రీ పని చేయగా.. ఇప్పుడు 'టాక్సిక్' కోసం ఇండియన్ స్టంట్ టీంను తీసుకున్నారు.

ఈ మేరకు జె.జె. పెర్రీ మాట్లాడుతూ.. 'ఈ ఇండియన్ స్టంట్ టీం వరల్డ్ క్లాస్‌గా ఉంది. అందుకే నేను వారితో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాను. మేము ప్రస్తుతం ఒక కీలక సన్నివేశాన్ని చిత్రీకరించబోతోన్నాం. ఈ షెడ్యూల్ కోసం నేను చాలా ఉత్సాహంగా ఎదురుచూశాను. ఇది ఒక సవాల్‌లాంటిది. నాకు ఇలాంటి ఛాలెంజ్‌లు అంటే చాలా ఇష్టం. ఈ టీంతో కలిసి షెడ్యూల్‌ను పూర్తి చేయనున్నాను. మేమంతా కలిసి సరిహద్దుల్ని చెరిపేసేలా అంతర్జాతీయ స్థాయిలో 'టాక్సిక్'ను రూపొందిస్తాం.

'నేను నా 35 ఏళ్ల కెరీర్‌లో 39 దేశాల్లో పని చేశాను. నేను ఇండియన్ మూవీస్‌కు



పెద్ద అభిమానిని. ఇండియన్ చిత్రాలు ఎంతో క్రియేటివ్‌గా, ఆర్టిస్టిగా, బోల్డ్‌గా ఉంటాయి. యశ్, గీతూ మోహన్ దాస్, వెంకట్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. గీతూకి చాలా గొప్ప విజన్ ఉంది. సినిమాటోగ్రఫర్ రాజీవ్ రవి నుంచి ప్రొడక్షన్ డిజైనర్, ఆర్ట్ టీం ఇలా అందరూ అద్భుతంగా పని చేస్తున్నారు.

'భారతీయ సంస్కృతి, నాగరికత ఎంతో గొప్పది. మా అమెరికన్ కల్చర్ కేవలం కొన్ని వందల ఏళ్ల క్రితానికి సంబంధించినదే. అలాంటి నేను ఇక్కడకు వచ్చి భారతీయ సినిమాని ప్రపంచ స్థాయికి తీసుకువచ్చేలా సినిమాను తీసేందుకు అవకాశం రావడం ఆనందంగా ఉంది. నేను ఇది వరకు క్రియేట్ చేసిన దాని కంటే.. చాలా కొత్తగా, వినూత్నంగా ఉండేలా ప్రయత్నిస్తున్నాను. 'టాక్సిక్' టీమ్ నాకు కొత్తగా ప్రయత్నించేందుకు అన్ని రకాల అవకాశాల్ని ఇచ్చింది' అని అన్నారు.


ప్రస్తుతం ముంబైలో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్ ఓ మైలురాయిగా నిలవనుంది. కన్నడ, ఆంగ్లంలో ఒకేసారి చిత్రీకరిస్తున్న మొట్టమొదటి హై బడ్జెట్ ద్విభాషా చిత్రం 'టాక్సిక్'. ఈ మూవీని హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా ఇతర భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా వరల్డ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ మూవీగా 'టాక్సిక్' రూపొందుతోంది.

కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' అందరినీ అబ్బురపరిచేలా భారీ బడ్జెట్‌తో ప్రపంచ స్థాయి చిత్రంగా రానుంది. ఈ మూవీ మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# యూవీ కాన్సెప్ట్స్, సంతోష్ శోభన్ మూవీ "కపుల్ ఫ్రెండ్లీ" నుంచి 'నాలో నేను' లిరికల్ సాంగ్ రిలీజ్, త్వరలో తెలుగు, తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న సినిమా

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ గా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెరకెక్కుతోంది. త్వరలో ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ రోజు "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా నుంచి 'నాలో నేను' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ ఆదిత్య రవీంద్రన్ కొత్త స్టైల్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించగా..సంజిత్ హెగ్డే పాడారు. 'నాలో నేను' పాట ఎలా ఉందో చూస్తే - నాలో నేను, తనలో తాను, కలిసే ఉన్నాం విడిగా, కాలమా కాలమా ఈవేళని తెల్లవారినీకమ్మా, దూరమా దూరమా రెప్పపాటులో మాయమై పోమ్మా, ఇందాక చేరుకుంది ఇందుకేనా, ఇంతేనా కాలమంతా మౌనమేనా..అంటూ మెలొడియస్ గా సాగుతుందీ పాట.



# సుందరకాండ చూస్తున్నంతసేపు ఆడియన్స్ ముఖంలో నవ్వు ఉంటుంది. చాలా క్లీన్ ఫిల్మ్. అందరికీ కనెక్ట్ అవుతుంది: హీరో నారా రోహిత్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (SPP) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**సుందరకాండ భైరవం కంటే ముందే స్టార్ట్ అయిందా?**

-నిజానికి కం బ్యాక్ సుందరకాండ తోనే చేయాలి. 2022 లోనే ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ స్టార్ట్ చేశాము. డైరెక్టర్ వెంకటేష్ ఈ ఐడియా చెప్పినప్పుడు కంగారు పడ్డాను. ఆడియన్స్ ఎలా తీసుకుంటారో అనిపించింది. ఐతే అదే సమయంలో వచ్చిన బ్రో డాడీ సినిమా ఒక విండో ఓపెన్ చేసింది. ఆక్వాడ్ గా ఉండే పాయింట్ అందంగా డీల్ చేసిన సినిమా అది. ఆ స్టైల్ లో చేస్తే వర్క్ అవుతుందనిపించింది. వెంకటేష్ ఒక 30 సీన్స్ రాసుకుని వచ్చాడు. నాకు చాలా నచ్చాయి. అలా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాం. ఈ సినిమా చూస్తున్నంత సేపు ఆడియన్స్ ఫేస్ లో ఒక స్మైల్ ఉంటుంది. లైటర్ వెన్ లో చాలా లైవ్లీగా మంచి ఫన్ తో ఉంటుంది.

**మీరు ఈ మధ్యకాలంలో కొన్ని సీరియస్ పాత్రలు చేశారు.. ఇప్పుడు మళ్లీ నవ్వించే ఒక క్యారెక్టర్ చేస్తున్నారు ఎలా అనిపిస్తోంది?**

-డైరెక్టర్ వెంకటేష్ నాతో ఐదేళ్లుగా ట్రావెల్ అవుతున్నాడు. మేము ఈ సినిమా కోసం చాలా డిస్కస్ చేశాము. అవన్నీ కూడా మాకు చాలా హెల్ప్ అయ్యాయి. ఈ జనరేషన్ కి ఇది చాలా కొత్త కథ. క్యారెక్టర్ లో కొత్త ఎగ్జిట్ ఉంది. ఈ క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేశాను. సుందరకాండ చాలా క్లీన్ ఫిలిం. సీన్స్ ట్రీట్మెంట్ చాలా ఫ్రెష్ గా ఉంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా.

- ఇందులో నా క్యారెక్టర్ కి కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. 30 దాటినా కూడా కావలసిన క్వాలిటీస్ ఉన్న అమ్మాయి కోసం వెతకడం అనేది చాలా ఇంట్రెస్టింగ్. కాంప్లికేటెడ్ క్యారెక్టర్. ఆ కాంప్లికేషన్ నుంచే ఫన్ క్రియేట్ అవుతుంది.

-ఈ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. ఈ సినిమా ఎలా ఉండబోతుందో నాకు డే వన్ నుంచి క్లారిటీ ఉంది. క్యారెక్టర్ ఆర్క్ లో ఉండి చేయడం అనేది డెఫినెట్ గా వెరీ చాలెంజింగ్.

**ఇది ఏజ్ గ్యాప్ లవ్ స్టోరీ నా?**

-ఈ ప్రేమ కథలో ఉన్న కాన్ఫ్లిక్ట్ ఇప్పుడే చెప్పలేను. ఇందులో హీరో కావలసిన ఫైవ్ క్వాలిటీస్ అనేవి చాలా పెక్యులర్. అవి మీరు స్క్రీన్ మీద చూడాలి. ఇందులో హీరో పడే సిచువేషన్ నుంచి సినిమా కామెడీ జనరేట్ అవుతుంది.

**డైరెక్టర్ వెంకటేష్ గురించి ?**

-వెంకటేష్ ఏ కథ అయితే అనుకున్నాడో ఆ కథని అద్భుతంగా స్క్రీన్ మీద ట్రాన్స్లేట్ చేశాడు. యూనిక్ కథని రాసుకున్నాడు. తను చాలా సెన్సిబుల్ డైరెక్టర్.

**ఈ సినిమా ప్రొడక్షన్లో పార్ట్నర్ గా ఉన్నారు కదా.. మీ ఫ్రెండ్స్ చేస్తున్నారని జాయిన్ అయ్యారా?**

-ఈ సినిమా నా ప్రొడక్షన్ లోనే స్టార్ట్ చేశాను. సంతోష్ నా కజిన్. తను ఎప్పటి నుంచి ఒక మంచి ప్రాజెక్ట్ చేయాలనుకుంటున్నారు. ఈ ప్రాజెక్టుకు జాయిన్ అయ్యారు. గౌతమ్ రాకేష్.. వెంకీ చెప్పిన కథ నచ్చి జాయిన్ అయ్యారు. స్టోరీ కారణంగానే నలుగురం జాయిన్ అయ్యాం.

**సిరి గారి క్యామియో గురించి?**

-ఇందులో తన క్యామియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. తను నా లక్కీ చార్మ్ అనుకుంటున్నాను. భైరవం డీసెంట్ హిట్. ఈ సినిమా కూడా ఖచ్చితంగా మంచి విజయాన్ని అందుకుంటుందనే నమ్మకం ఉంది.

**లియాన్ జేమ్స్ మ్యూజిక్ గురించి ?**

-లియాన్ వండర్ఫుల్ పర్సన్. టెరిఫిక్ సాంగ్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చాడు. సినిమా చూసిన తర్వాత పాటలు మరింత కనెక్ట్ అవుతాయి. డియర్ ఐరా నా ఫేవరెట్ సాంగ్.

**నరేష్ గారి క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

-ఆయన చాలా అనుభవం ఉన్న నటుడు. ఏ పాత్రనైనా చాలా అద్భుతంగా చేయగలరు. ఇందులో కూడా ఆయన క్యారెక్టర్ చాలా బావుంటుంది. అలాగే సత్య క్యారెక్టర్ కూడా చాలా ఫ్రెష్ గా ఉంటుంది.

**మీకు ఇష్టమైన జానర్?**

-నాకు రొమాంటిక్ కామెడీస్, అలాగే స్పోర్ట్స్ డ్రామాలు ఇష్టం. మంచి స్పోర్ట్స్ డ్రామా, ఇన్స్పిరేషనల్ క్యారెక్టర్ వస్తే ఖచ్చితంగా చేస్తాను.

**వెంకటేష్ తోనే మరో సినిమా చేస్తున్నారని విన్నాం?**

-అవును. దీనికి ముందు ఒక కథ రాసుకున్నాము. అది కచ్చితంగా చేయాలి. అది కూడా ఒక మంచి లవ్ స్టోరీ.

# ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్ )

ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి డి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్). కరోనా టైమ్ లో ఈ వైరస్ వ్యాప్తి, జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా పాటలు రాసి కంపోజ్ చేసి మంచి గుర్తింపు పొందారు. మహాలక్ష్మయ్య. తాజాగా ఆయన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు. ఈ సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ ప్రెస్ మీట్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య డైట్ ఫౌండర్ మహాలక్ష్మయ్య, డాక్టర్ వెంకటకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ – ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 170 దేశాల్లో ఏటా జనవరిలో ఈ పుస్తకాన్ని ప్రచురిస్తుంటుంది. 2010లో స్థాపించిన ఈ సంస్థ ద్వారా మన దేశంలో ఎంతోమంది ప్రముఖులకు అవార్డ్స్ అందించాం. మాకు ఇండియాలో 64 బ్రాంచెస్ ఉన్నాయి. రజినీకాంత్, అమితాబ్ బచ్చన్, ఎస్పీ బాలు, దాసరి నారాయణ రావు...ఇలా ఎంతోమంది ప్రముఖులకు మా సంస్థ అవార్డ్స్ ఇచ్చాం. ఇప్పుడీ ఘనత మన తెలుగు వారు ఆరోగ్య డైట్ ఫౌండర్ పుడి మహాలక్ష్మయ్య గారికి దక్కడం సంతోషంగా ఉంది. ఆయన దాదాపు 90 వేల 600మందికి ఆరోగ్య డైట్ ద్వారా షుగర్, పీసీఓడీ వంటి వివిధ రకాల అనారోగ్యాల నుంచి ఉపశమనం కలిగించారు. దీన్ని ఒక సేవగా కూడా ఆయన చేశారు. డబ్బులు లేని వారికీ చికిత్స అందించారు. ఇవన్నీ చూశాక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు కల్పించాం అన్నారు.

ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి డి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్) మాట్లాడుతూ -ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడం గర్వంగా ఉంది. దీన్ని ఒక గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నా. ఈ ఘనతతో ప్రపంచానికి మా ఆరోగ్య డైట్ గురించి, నా గురించి తెలిసే అవకాశం ఏర్పడింది. మా ఆరోగ్య డైట్ ద్వారా లక్షలాది మందిని ఆరోగ్యవంతులను చేశాం. మనం పుట్టాక ఏదో ఒక మంచి పనిచేయాలంటారు. ఆరోగ్య డైట్ ద్వారా ఇక్కడ ఉన్న సాయి కిరణ్ కు పూర్తిగా సోరియాసిస్ తగ్గించాం. అలాగే వంశీ 197 నుంచి 100 కేజీలకు బరువు తగ్గారు. కర్ణాటకకు చెందిన రంజిత్ 158 నుంచి 116 కేజీలకు వచ్చారు. ఆయనకు లివర్ ప్రాబ్లమ్ కూడా తగ్గిపోయింది. వీళ్లే మా ఆరోగ్య డైట్ ను ప్రపంచానికి చాటుతున్నారు. కొత్త పద్ధతుల్లో మేము తయారు చేసే ఆహార పదార్థాలతో రుచినీ ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నాకు చోటు దక్కేలా సహకారం అందించిన డా. వెంకటకృష్ణా రెడ్డి గారికి, నరేందర్ గౌడ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756